www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 1 జులై 2025

రాజేంద్రనాథ్ సింగ్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - కడప

రాజేంద్రనాథ్ సింగ్ సేవలు మరువలేనివని ప్రిన్సిపల్ మునిష్ కుమార్ మీనా అన్నారు. కేంద్రీయ విద్యాలయంలో పనిచేస్తున్న బయాలజీ, సైన్స్ టీచర్ రాజేంద్రనాథ్ సింగ్ పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఆయనకు ప్రిన్సిపల్ మునీష్ కుమార్ మీనా, పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యాలయ ప్రిన్సిపల్ మునీష్ కుమార్ మీనా మాట్లాడుతూ అందరి మన్ననలు పొంది..ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన రాజేంద్రనాథ్ సింగ్ విరమణ చేయడం బాధాకరమైన, ఆయన అందరి వద్ద ఒక టీచర్ గా మన్ననలు పొందడం గర్వించదగ్గ విషమని వివరించారు. పలువురు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

జిజిహెచ్‌లో ఫెవికాల్ వీరులు

- బదిలీ అయినా సీటును వదలని ఆ నలుగురు
- పైరవీల సహాయంతో బదిలీపై వెళ్లని ఉద్యోగులు
- ఏడేళ్లుగా డిప్యూటేషన్ ఉద్యోగులకు బదిలీలేవీ?
- ఓ ఉన్నతాధికారి వత్తాసే కారణమా

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా సర్వజన ప్రభుత్వాస్పత్రిలో ఫెవికాల్‌వీరుల పెత్తనం నడుస్తోంది. వైద్యఆరోగ్యశాఖ ప్రాంతీయ సంచాలకులు ప్రభుత్వ నిబంధనల మేరకు జోన్-4 పరిధిలోని 22 కేడర్లకు చెందిన 1300 మంది సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఎంపిహెచ్‌ఇఒ ఉద్యోగులు మొదలుకుని పలువురు పారా మెడికల్ ఉద్యోగులను, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు చెందిన ఉద్యోగులను పెద్దఎత్తున బదిలీలు చేసిన సంగతి తెలిసిందే. జిజిహెచ్‌లో మూడేళ్ల నుంచి సుమారు 18 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఎనిమిది మంది అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు బదిలీ అయ్యారు. రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. బదిలీయై వారం రోజులు గడిచినప్పటికీ సదరు సీనియర్ అసిస్టెంట్లు తమ పాత సీటును వదలకుండా విధులు నిర్వహిస్తున్నారు. వారి స్థానాలకు బదిలీపై వచ్చిన ఉద్యోగులు సమీపంలోని కుర్చీల్లో కూర్చుని నిరీక్షించడం గమనార్హం. వీరిలో 2019లో డిప్యూటేషన్‌పై నర్సింగ్ కళాశాల నుంచి వచ్చిన ముగ్గురు ఉద్యోగుల్లో ఓ ఉద్యోగి రిటైరై వెళ్లిపోయిన డిడికి మద్దతుగా నిలిచి, ఏడేళ్లుగా సర్వవ్యవహారాలను నడిపించారనే ఆరోపణలు ఉన్నాయి. సదరు ఉద్యోగి వ్యవహారం వివాదాస్పదంగా మారినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోని సంగతి తెలిసిందే. వివాదాస్పద డిడి బదిలీపై వెళ్లిపోయినప్పటికీ డిప్యూటేషన్‌పై వచ్చిన ఉద్యోగులు బదిలీ గాకపోవడం ఏమిటనే వాదన వినిపిస్తోంది. ఓ సీనియర్ అసిస్టెంట్ తప్పుడు ఆరోపణలు సృష్టించి రామాపురం పిహెచ్‌సి చేస్తూ సంతకాల పరంపరం సాగిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. వివాదాస్పదం చేసిన వారిలో ఉద్యోగి రాత్రికి రాత్రే యూనియన్ లెటర్ తెచ్చుకుని కలెక్టర్ అప్రూవల్ లేకుండా కొనసాగుతుండడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఏడేళ్లకుపైగా ఉంటున్న మహిళా ఉద్యోగి మాత్రం సీటును వదలకుండా కడపకు చెందిన ఓ ప్రజాప్రతినిధి పిఎ దగ్గర నుంచి ఓ ఫార్మసీ కాంట్రాక్టర్, మరో ఉన్నతాధికారి సహాయంతో పైరవీలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సీటు కాసుల వర్షం కురిపిస్తున్న కారణంగానే ఇటువంటి తతంగం నడుస్తోందనే గుసగుసలు వినిపిస్తుండడం గమనార్హం. బదిలీపై వెళ్లని ఉద్యోగులందరికీ జిజిహెచ్ బాధ్యతలు చూస్తున్న ఓ ఉన్నతాధికారి వత్తాసే కారణమని గుసగుసలు వినిపిస్తుండడం గమనార్హం. ఏదేమైనప్పటికీ బదిలీపై వెళ్లాల్సిన అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు రిలీవ్ గాకుండా పాత సీట్లలోనే విధులు నిర్వహిస్తుండడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదనే చర్చనడుస్తోంది. ఇప్పటికైనా వైద్య విధాన పరిషత్ రీజినల్ సంచాలకులు, జిజిహెచ్ ఉన్నతాధికారులు బదిలీల్లో పారదర్శకత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. బదిలీలపై ఆర్‌డి, సూపరింటెండెంట్‌లను సంప్రదించగా బదిలీల ఆదేశాలు ఇచ్చామని, వారి స్థానాలకు వారు వెళ్లాల్సిందేనని సమాధానం ఇవ్వడం గమనార్హం.

ప్రశాంతంగా ట్రిపుల్‌ఐటి అడ్మిషన్లు

అడ్మిషన్లు పొందిన 481 మంది విద్యార్థులు
విద్యార్థులతో కిటకిటాడిన ఆర్కేవ్యాలీ క్యాంపస్

కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జియుకేటి పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లో మొదటి రోజు అడ్మిషన్లు, కౌన్సెలింగ్ ప్రక్రటియ ప్రశాంతంగా సాగింది. సోమవారం ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి క్యాంపస్ లో చేపట్టిన అడ్మిషన్లు, కౌన్సెలింగ్ పక్రియను ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ ప్రారభించారు. 2025-26 విద్య సంవత్సరానికి సంబంధించి పదోతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 1060 మంది విద్యార్థులను ఇడుపులపాయ ట్రిపుల్ ఐటికి ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో మొదటి రోజు అడ్మిషన్ల పక్రియకు పిలిచిన 535 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. కౌన్సెలింగ్ కోసం దూర ప్రాంతాల నుంచి విద్యార్థులతో పాటు ఇడుపులపాయ క్యాంపస్‌కు వచ్చిన తల్లిదండ్రులకు కూడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు ఈ సంధర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లో రెండు రోజుల పాటు అడ్మిషన్లు కౌన్సెలింగ్ పక్రియ ఉంటుందని చెప్పారు. మొదటి రోజు 481మంది అడ్మిషన్లు పొందినట్లు చెప్పారు. గత ఎడాదితో పోలిస్తే ఈ ఎడాది ముందుగానే నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ముందుగానే నోటిఫికేషన్ విడుదల చేయడం వల్ల విద్యార్థులు వేరే కళాశాలలో చేరకుండా ట్రిపుల్ ఐటిలో చేరేందుకు వస్తున్నట్లు చెప్పారు. మొదటి అడ్మిషన్ కింద 595 మార్కులు సాధించిన అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం, పెద్దపాడు గ్రామానికి చెందిన మేఘన అనే విద్యార్థికి అందించినట్లు చెప్పారు. అలాగే రెండవ అడ్మిషన్ కింద 594 మార్కులు సాధించిన శ్రీ సత్య సాయి జిల్లా బుగ్గపట్నంకు చెందిన హరిష్ అనే విద్యార్థికి అందించినట్లు చెప్పారు. మూడవ అడ్మిషన్ కింద 593 మార్కులు సాధించిన కర్నూలు జిల్లా దేవన కొండ మండలం ఆలూరు దిన్నె గ్రామానికి చెందిన మహేశ్వరికి ఇచ్చినట్లు చెప్పారు. అత్యధిక మార్కులతో ఆర్కేవ్యాలీ క్యాంపస్ చేరడం చాలా ఆనందం ఉందన్నారు. కార్యక్రమంలో ట్రిపుల్ ఐటి పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, డీన్ రమేష్ కైలాష్, క్యాపస మెయింటినెన్స్ కో- ఆర్డినేటర్ ఆర్ పవన్ కుమార్ల, పిఆర్ఒ తిరుపతి రెడ్డితో పాటు, ఆయా విభాగాల అధికారులు, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆందోళనను పట్టించుకోకపోవడం దారుణం

- మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు తీర్చాలి
- లేకుంటే నిరవధిక సమ్మె తప్పదు
- మున్సిపల్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.మనోహర్

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు, మున్సిపల్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

23 రోజులుగా మున్సిపల్ ఇంజినీర్ కార్మికులు ఆందోళన చేస్తుంటే అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడం దారుణమని మున్సిపల్ జిల్లా గౌరవాధ్యక్షులు బి. మనోహర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా కడప 1 టౌన్ దగ్గర నిరసన, అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 23 రోజుల నుంచి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకొక పోవడం చాలా దుర్మార్గమని తెలిపారు. విశాఖపట్నంలో ఒక రోజు సమ్మె చేస్తే తట్టు లేక పోయారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసి నీళ్లు ఆపేస్తే, మంత్రి ఇంటికి నీళ్లు ఉండవని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుంటే సమ్మె చేయడం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం పై ప్రజలు తిరగబడతారని చెప్పారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చర్చల ద్వారా వారికి జీవో నంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలి, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ రూ.75వేలు ఇవ్వాలి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు, మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు శాంతి యుతంగా కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. సమ్మెలోకి వెళ్తే ప్రజలు ఇబ్బందులు పడుతాయని, దానికి బాధ్యత ప్రభుత్వమే వహించాలని హెచ్చరించారు. ఇంజినీరింగ్ కార్మికుల సమస్యపై ఈనెల 4 న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని తరువాత నిరవధిక సమ్మె చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, మున్సిపల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. విజయ్ భాస్కర్, కోశాధికారి గోపి, సహాయ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, రెగ్యులర్ నాయకులు కొండయ్య, సి.పి. రమణ, శ్రీను, సిద్దయ్య, హరి నాయక్, సుబ్బయ్య, బాషా, ఫిట్టర్స్ ఆంజనేయులు, మహేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, శ్యాం, గురువయ్య, సుబ్బయ్య, గండి. సోమిరెడ్డి, వీరా నారాయణ, బాల గంగయ్య, లింగం పల్లి, బద్రి, వెంకట సుబ్బయ్య, రాయుడు, గంగాధర్, యాళ్లప్ప, సుబ్బయ్య, ఆంజనేయులు, రామ్ చెన్నయ్య, శరత్, శ్రీకాంత్, నాగేంద్ర ప్రసాద్, లోకేష్, విజయ్, లక్ష్మయ్య, శివ, రాజా, చిన్న రెడ్డయ్య, లైట్టింగ్ ప్రవీణ్, శ్రీను, రామ ఆంజనేయులు, రామకృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

గర్భిణి మృతికి కారకులైన
వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

- ప్రజా సంఘాల డిమాండ్

పిహెచ్‌సి ఎదుట ఆందోళన చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి -బద్వేలు

అనంతరాజపురం పంచాయతీ గుండంరాజు పల్లె గ్రామానికి చెందిన గర్భిణీ ప్రసవానికి నిర్లక్ష్యం వహించి ఆమె మరణానికి కారణమైన తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బద్వేలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తొట్టిగారిపల్లె ఆస్పత్రి వద్ద నిరసన చేపట్టి అనంతరం జిల్లా వైద్యాధికారిని కలిసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు పిచ్చయ్య, కేశవయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు, ఎఐటియుసి ఏరియా కార్యదర్శి పి.వి.రమణ, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి సంయుక్తంగా మాట్లాడుతూ గర్భిణిని కాపాడాల్సిన వైద్యులు ఆమె మరణానికి కారకుడయ్యారని పేర్కొన్నారు. ఇటువంటి వైద్యుడు ఉండడంవల్ల ఆశించిన ఫలితాలు రావని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లపై చర్య తీసుకోవాలని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు అనంతరాజపురం పంచాయతీ గుండం రాజు పల్లె గ్రామానికి చెందిన యానాది పెంచలమ్మ అనే గర్భిణికి నెలలు నిండి రక్తస్రావం అధికంగా కావడంతో కుటుంబ సభ్యులు నర్సు సూచనల మేరకు తొట్టిగారిపల్లె ఆస్పత్రికి తీసుకెళ్లారన్నారు. అక్కడ సిబ్బంది డాక్టర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించారని, దాదాపు రెండు గంటల సమయం పాటు ఆస్పత్రికి డాక్టర్ రాలేదన్నారు. ఆమెను బద్వేల్ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారని, అక్కడ వైద్యులు సీరియస్‌గా పరీక్షించి వేరే ఎక్కడికైనా తీసుకొని వెళ్లాలని చెప్పడంతో కొద్ది సమయంలో చనిపోయిందని చెప్పారు. డాక్టర్ నిర్లక్ష్యం వల్ల డాక్టర్ సకాలంలో వైద్యం అందించలేకపోవడం వల్ల కింది సిబ్బందితో తెలిసి తెలియని వైద్యంతో చేయడం వల్ల గర్భిణి మృతిచెందిందని, ఆమె మృతికి కారణమైన డాక్టర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎస్.ఎం షరీఫ్, పట్టణ నాయకులు ప్రసాద్, సిపిఐ నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రతి గర్భిణీ ఆస్పత్రిలోనే ప్రసవం అయ్యేలా చర్యలు : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి గోపవరం : ఇంటి వద్ద కాన్పులు చేయడం అంత్యంత ప్రమాదకరమని, ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవం అయ్యేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒ డాక్టర్ కె. నాగరాజు పేర్కొన్నారు. బద్వేల్ మండలంలో బాలింత మృతి ఘటనపై స్పందించిన ఆయన సోమవారం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఘటనకు సంబంధించిన గుండంరాజుపల్లె ఎస్‌టి కాలనీలో సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటి కాన్పులు అత్యంత ప్రమాదకరమని, శిక్షణలేని దాయాలు ఇంట్లో కాన్పులు చేయరాదని హెచ్చరించారు. 108 సేవల వినియోగం తప్పనిసరి అన్నారు. శిశు, మాతృ మరణాలు నివారించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. పదేపదే తప్పులు చేస్తే సంబంధిత వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు, ఎంటమాలాజిస్టు ఖాజాముద్దీన్, రాజేష్ కుమార్, వినయ్ కుమార్, బి. వెంగయ్య స్థానిక ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సగిలేరు గురుకుల పాఠశాలను తరలిస్తే
ఆందోళన ఉధృతం

- విద్యార్థి, యువజన సంఘాల హెచ్చరిక

ధర్నా చేస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

బద్వేల్ నియోజకవర్గం బి.కోడూరు మండలం సగిలేరు గురుకులం పాఠశాలను బ్రహ్మంగారిమఠంలో మహా గురుకుల పాఠశాలకు తరలించవద్దని, సగిలేరులో యథావిధిగా కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐఎస్‌బి, పిడిఎస్‌యు, పిఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, ఎపిపిఎ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం బి.కోడూరు మండలం సగిలేరు గురుకులం పాఠశాల 1983 ఏర్పడి ఒక చరిత్ర కలిగి ఉందని తెలిపారు. సగిలేరు బాలుర గురుకుల పాఠశాలలో చదువే విద్యార్థులకు ఆహ్లాదకరమైన చక్కని వాతావరణంలో ఉందని, అక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్న స్థాయిలో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం ఆ పాఠశాలను బ్రహ్మంగారిమఠంలోని తోట్లపల్లి సమీపంలో ఉన్న మహా గురుకులం పాఠశాల విలీనం ఆపాలని, యథావిధిగా అక్కడే పాఠశాలలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. బద్వేల్ నియోజకవర్గంలోని ఏకైక బాలుర గురుకుల పాఠశాల కాబట్టి అధికార,విపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, ఇన్‌ఛార్జులకు ఆ పాఠశాలను కాపాడాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. కానీ ఇప్పటి వరకు కనీసం గురుకుల పాఠశాలను నిలిపేందుకు మాట్లాడే ధైర్యం చేయకపోవడం సిగ్గు పడాల్సిన విషయం అన్నారు. తోట్లపల్లి దగ్గర నిర్మాణం రూపొందుకున్న మహా గురుకులంలో ఈనెల 2 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు కలెక్టర్ స్వయంగా ఆదేశాలు ఇవ్వడం సరైందని కాదన్నారు. దాదాపు 900 మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న పాఠశాలను ఎలాంటి కనీస వసతులు లేని పాత భవనాలలోని విద్యార్థులను తరలించవాలనుకోవడం ఆయా ప్రాంతాల ప్రజలను, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి కాదన్నారు. తోటపల్లి మహా గురుకులానికి డిసిఒ అధికారులు కొత్త అడ్మిషన్ల కొరకు కౌన్సిలింగ్ నిర్వహించి నూతన విద్యార్థులను ఎంపిక చేసి తరగతులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దీనిపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లేనిపక్షంలో జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులతో కలిసి విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన- పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, పిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎపిపిఎ భాస్కర్, ఎఐఎస్‌బి రాయలసీమ కన్వీనర్ రాజేంద్ర ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రాజశేఖర్, అభినయ,ఉదయ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ, ఎఐఎస్‌బి నాయకులు బన్ని పాల్గొన్నారు.

వంక కాలువను ఆక్రమించడం అన్యాయం : అఖిలపక్షం

కబ్జాకు గురైన కాలువ స్థలాన్ని పరిశీలిస్తున్న అఖిలపక్ష నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప రామాంజనేయ పురంలో 424/4సి, 425 సర్వే నంబర్లలో ఉన్న కాలువను పూడ్చి వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం మీద కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి ఎ. రామమోహన్, ఎఐసిసి కో-ఆర్డినేటర్ ఎస్.ఎ. సత్తార్, బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప, ఆర్‌సిపి నగర కార్యదర్శి మగ్బుల్, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఆర్ఎంపిఐ నాయకులు రమణయ్య, పిడిఎస్‌యు నాయకులు అంకన్న, ఎస్‌సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎన్ రాజా, బాబు, సుబ్బారావు, వెంకట సుబ్బయ్య, నాగరాజు, పిఎస్ యు నాయకులు నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం కడప నగరంలోని రామాంజనేయ పురంలో ఉన్న బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం ఆక్రమించిన కాల్వ స్థలాన్ని, వంకను అఖిలపక్ష నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం అనాదిగా వస్తున్న వంకను మూసివేసి నీటిని కిందికి ప్రవాహం లేకుండా చేశారని ఆరోపించారు. అధికార పార్టీ నేతలు కాలువకు అడ్డంగా కట్టిన గోడను తొలగించినా మళ్లీ ఆ కాలువకు అడ్డంగా గోడ నిర్మించారని చెప్పారు. బాలాజీ డెవలపర్స్ యాజమాన్యంకు కార్పొరేషన్ అధికారులు ఏ రకంగా అనుమతులు మంజూరు చేశారని ప్రశ్నించారు. ఈ కాలువను మూసి వేయడం వల్ల సెంట్రల్ జైలు, మహిళా పాలిటెక్నిక్, ఆర్‌సిఎం చర్చి, పోలీస్ క్వార్టర్లలో ఇళ్లల్లోకి నీరు చేరుతుందన్నారు. బాలాజీ డెవలపర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప : ఎసిఎ సౌత్ జోన్ అండర్ -19 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. సోమవారం వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో చిత్తూరు, అనంతపురం జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 44.0 ఓవర్లలో 189 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని సాయిచరణ్ 55(నాటౌట్), లోహిత్ లక్ష్మీనారాయణ 33 పరుగులు చేశారు. అనంతపురం జట్టులోని సాయి ప్రతాప్ రెడ్డి 4, వరుణ్ సాయి నాయుడు 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 39.0 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. ఆ జట్టులోని రెహాన్ 108 పరుగులు (సెంచరీ) చేసి నాటౌట్ గా నిలిచాడు. చిత్తూరు జట్టులోని సాయి చరణ్ 3, మంజునాథ్ 2 వికెట్లు తీసుకున్నారు.

షర్మిలతో విజయజ్యోతి భేటీ

ప్రజాశక్తి - కడప : డిసిసి అధ్యక్షులు ఎన్.డి. విజయజ్యోతి సోమవారం విజయవాడలో పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై ఆమెతో సంపూర్ణంగా చర్చించారు. షర్మిలాపలు కీలక మార్గదర్శకాలు అందించారు. ముఖ్యంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ప్రజల్లోకి వెళ్లాలని, కూటమి ప్రభుత్వం వైఫల్యాలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. 2029 సాధారణ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమైనవని, ఫలితాల దిశగా చక్కటి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, మహిళా సంఘాల పనితీరును పరిశీలించాలని, పనిచేసే వారికే పార్టీ పదవులు ఉంటాయని, పనిచేయని వారి వివరాలు రాష్ట్ర కార్యాలయం పంపించాలని సూచించారు.

శివారెడ్డి మృతి బాధాకరం

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రముఖ హేతువాది, సంఘసేవకులు, రైతు స్వరాజ్య వేదిక, బుద్ధిస్ట్ కల్చరల్ సొసైటీ నాయకులు సిహెచ్‌ఆర్‌డి శివారెడ్డి హఠాత్ మరణం బాధాకరమని నాయకులు పేర్కొన్నారు. సోమవారం బాలాజీ నగర్‌లోని శివారెడ్డి నివాసంలో ఆయన భౌతిక గాయానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర, హేతువాద సంఘం నాయకులు నాగార్జున రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.అన్వేష్, లోక్‌సత్తా నాయకులు శ్రీకృష్ణ, బుద్ధిష్టి కల్చరల్ అధ్యక్ష, కార్యదర్శులు కుమార్‌స్వామి రెడ్డి, నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

కెవికి అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప కేంద్రీయ విద్యాలయలో 850 మంది విద్యార్థులు బాలవాటిక నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్నార, ప్రస్తుతం ఉన్న 6 ఆర్‌టిసి బస్సులకు అదనంగా2 కేటాయించాలని కె.వి స్కూల్ చిల్డ్రన్స్ పేరెంట్స్ అసోసియేషన్ కడప కోశాధికారి జితేంద్ర ఉపాధ్యక్షులు చంద్రగిరి నారాయణ కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కు వినతిపత్రం అందజేశారు ఆమె ఆర్‌టిసి ఆర్ఎంకు రెఫర్ చేశారు. 3 సంవత్సరాలుగా కెవికి మరో రెండు అదనపు బస్సులు కావాలని కోరుతున్నామని చెప్పారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జిల్లాలో జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్, యుటియుసి నాయకులు సుబ్బరాయుడు, టియుసి నాయకులు రమణయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక హోచిమిన్ భవన్‌లో ఎఐటియుసి, సిఐటియు నగర కార్యదర్శులు మద్దిలేటి వెంకటసుబ్బయ్య సంయుక్త అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపడుతున్నట్టు తెలిపారు. బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారని, లేబర్ కోడ్‌లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల పని గంటలను సైతం పెంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 73 షెడ్యూల్లోని కార్మికులు, మునిసిపల్, అంగన్వాడీ, ఆశా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. వీరి సమస్యలపై నిరసన తెలుపుకునే అవకాశం కోల్పోతారని, ఇది ఒక రకంగా దేశంలో నిర్బంధ, నిరంకుశ విధానాలను అవలంబించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఆటో, హమాలీ, వీధివిక్రయ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పచెపుతూ ఆదాని, అంబానీ వర్గాల వారికి పన్నులు తగ్గిస్తూ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన మోడీ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈ 9న సమ్మె చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. సమ్మె జయప్రదానికి జిల్లాలో అన్ని రంగాల కార్మిక వర్గాలను సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, ఎఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సి.బాదుల్లా, జిల్లా సమితి సభ్యులు చంద్రశేఖర్, నాగిరెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శాంతమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల గోపి, విజయ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా పాఠశాల సంసిద్ధత మేళా

ప్రజాశక్తి - కడప అర్బన్

నగర పరిధిలోని సాయి పేట 8వ వార్డు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో సోమవారం పాఠశాల సంసిద్ధత మేళా (స్కూల్ రెడీనెస్ ప్రోగ్రాం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప మండల విద్యాశాఖాధికారి డి.గంగిరెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వీరేంద్ర, సాయిపేట స్కూల్ కాంప్లెక్స్ చైర్ పర్సన్ కవిత సుధారాణి, నగర పాలక పాఠశాలల సూపర్ వైజర్ ఫరూక్ అహ్మద్, పాఠశాల ఎస్ఎంసి చైర్ పర్సన్ రాధిక విచ్చేసి మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు ఇలాంటి సంసిద్ధత కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. చిన్నారులకు ఫిజికల్ యాక్టివిటీస్, అకడమిక్ యాక్టివిటీస్ నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను అతిథులు పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. నాగరాజు, ఉపాధ్యాయులు అసిఫ్, రేణుక, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

సెమిస్టర్ ఫలితాల్లో సత్తా చాటిన 'వేదవ్యాస' విద్యార్థులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

యోగి వేమన యూనివర్సిటి డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వరరెడ్డి తెలిపారు. రెండవ సెమిస్టర్ బియస్సీ విభాగంలో బి.లోకేశ్వర్ 9.75, టి.మానస 9.42, యు.షేక్ లైబా 9.42, సి.సూర్య ప్రకాష్ యాదవ్ 9.00, పి.సుబ్బమ్మ 9.00, బి.కామ్ విభాగంలో ఎస్.సాబీనా బీ 9.42,సి. అనిత 9.25, ఎస్.రబియా 9.25, జి.హరిత 9.17, ఎస్.నౌజియా 9.17, ఎస్.షిరీన్ 9.17, 4వ సెమిస్టర్ ఫలితాల్లో బీయస్సీ విభాగంలో యు.కీర్తన 9.40, వి.మన్విత రెడ్డి 9.40, కె.ఎస్. సాజిద రెహమాని 9.15, టి.అమృత వర్షిణి 9.15, ఎస్.మెహనూర్ భాను 9.05, బీ కామ్ విభాగంలో ఆర్.అపర్ణ 9.25, కె.పూజిత 8.85, ఎం.అభినయ 8.85, కె.కరిష్మా 8.85, పి.భారతి 8.65 ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శనరెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజ, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

హ్యాండ్ బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి నరహరిపురం విద్యార్థులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని నరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హ్యాండ్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయులు కేఎల్ఎన్ శాస్త్రి తెలిపారు. శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా కావలిలో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించగా తమ పాఠశాల విద్యార్థులు 2వ స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలకు చెందిన జ్ఞాన అక్షిత సాయి, మంజూ, సుబ్బలక్ష్మి ఎంపికయ్యారని తెలిపారు. జాతీయ స్థాయికి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల వారిని అభినందించారు. హ్యాండ్ బాల్ పోటీలలో వారికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ జి.ప్రశాంతిని ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

తహశీల్దార్‌కు వినతిపత్రాన్నిస్తున్న ప్రతాప్

కార్మికులకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్

ప్రొద్దుటూరు మడూర్ బైపాస్ వద్దనున్న సౌభాగ్య కుంకుమ ఫ్యాక్టరీని తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సెక్రటరీ మాదిశెట్టి ప్రతాప్ సోమవారం తహశీల్దార్ గంగయ్యకు వినతిపత్రాన్ని అందించారు. ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులకు ఎలాంటి భద్రత లేకుండా ఉందని ఆరోపించారు. బ్లౌజ్ లేకుండా కార్మికుల చేతులతో కెమికల్స్ కలిపిస్తున్నారని తెలిపారు. తద్వారా వారు ఆహారం తినే సమయంలో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. ఫ్యాక్టరీకి సరైన అనుమతులు లేవన్నారు. చట్ట విరుద్ధంగా నడుపుతూ కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. ఇందులో పనిచేసే కార్మికులకు లేబర్ సర్టిఫికెట్ కూడా లేవన్నారు. ఎవరిని లోపలికి రానివ్వకుండా ప్రవేశ నిషేధ బోర్డులు పెట్టారని, వెంటనే ఫ్యాక్టరీని తనిఖీ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం

- వనిపెంట గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

పాఠశాలలోని ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటామని, ఏ ఒక్క విద్యార్థికి నష్టం చేకూరేలా ప్రవర్తించబోమని వనిపెంట గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల తెలిపారు. స్థానిక పాఠశాలలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. పాఠశాలలో ప్రవర్తన సరిగాలేని విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు సమాచారాన్ని ఇచ్చామన్నారు. పలు మార్లు ప్రవర్త నలో మార్పు తీసుకురావాలని ప్రయత్నించినప్పటికీ ఎలాంటి ఫలితం లేక పోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే కొంతమందికి టీసీలు ఇచ్చా మ న్నారు. తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి టీసీలు తీసుకువెళ్లి ప్రస్తుతం ఆందో ళన చేపడుతున్నారన్నారు. ప్రవర్తన సరిగాలేని విద్యార్థులు ఉంటే గురుకుల పాఠ శాలలో రాత్రి సమయంలో ఇబ్బందులు ఏర్పడతాయని, అన్ని అంశాలను దృష్టి లో ఉంచుకొని విద్యార్థులను క్రమశిక్షణతో మెలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేతప్ప ఎవరిని ఇబ్బంది పెట్టే ఆలోచన తమకు లేదని ఆమె వివరించారు.

భూ ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

బాధితురాలు గజ్జల జయలక్ష్మమ్మ

ప్రజాశక్తి - కడప అర్బన్

భూ ఆక్రమణకు పాల్పడుతున్న బి.మల్లికార్జున రెడ్డి, అతని అనుచరులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని గజ్జల జయ లక్ష్మమ్మ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి.కె. దిన్నె మండలం బుగ్గలేటిపల్లెలో తమకు భూమి ఉందని చెప్పారు. 16 సంవత్సరాల నుంచి తాము, తమ బంధువులం సాగు చేసుకుంటున్నామని తెలిపారు. 77 సెంట్లు భూమిని 2009 లో కొన్నామని పేర్కొన్నారు. అందులో పోతులూరి ఈశ్వర్‌రెడ్డి తమ హద్దులు చూపించి ఇచ్చారని తెలిపారు. కరోనా సమయంలో మల్లికార్జునరెడ్డి బతుకుతెరువు కోసం తమ దగ్గర నుంచి భూమిని గుత్తకు తీసుకున్నారని చెప్పారు. భూమి రేట్లు పెరగడంతో ఆశ పుట్టి బుసిరెడ్డి వీరమ్మ పేరు మీద ఆన్‌లైన్‌లో డికెట్ పాస్ బుక్ కలిగి ఉండడంతో, దానిని ఆధారంగా చేసుకుని 77 సెంట్లలో 50 సెంట్లు తమదే అంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎవరి వద్ద భూమి కొన్నామో ఆ వ్యక్తి ఈశ్వరిరెడ్డికి మేనమామ అవడంతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై సి.కె. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వారు భూ రికార్డులు పరిశీలించి తమకు న్యాయం చేశారని తెలిపారు. అయినప్పటికీ వారు వినకుండా పెద్దమనుషులతో పంచాయతీ చేయించి రూ.50 లక్షలు ఇస్తే తాము ఇబ్బంది పెట్టమని, మీ భూమి మీకు ఇస్తామని చెప్పారన్నారు. ఒప్పుకోకపోవడంతో తన తండ్రిని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మచ్చలేని సేవలు జీవితాన్ని పరిమళింపజేస్తాయి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప అర్బన్

స్పెషల్ కలెక్టర్ జిఎన్ఎస్ఎస్ శ్రీనివాసులు దంపతులను, ఇతర అధికారులను సన్మానిస్తున్న కలెక్టర్

మంచి వ్యక్తిత్వం, విధి నిర్వహణలో మచ్చలేని సేవలు ఒక ఉద్యోగి జీవితాన్ని ప్రశంసల కుసుమాలతో పరిమళింపజేస్తాయని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ జి. శ్రీనివాసులు, తెలుగుగంగ ప్రాజెక్టు డివిజన్-1 డిప్యూటీ కలెక్టర్ పుల్లయ్య, జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా డుతూ విధి నిర్వహణలో ప్రజల జీవితంలోకి తొంగి చూసినపుడే వారి స్థితిగతులు, సాధక బాధలు అర్థం అవుతాయన్నారు. విధి నిర్వహణలో పారదర్శకంగా పని చేసినప్పుడే అధికారులకు అన్ని స్థాయిల నుంచి గుర్తింపు, ప్రశంసలు అందుతాయన్నారు. 30 ఏళ్ళ పైబడిన తమ రెవెన్యూ సర్వీసులో శ్రీనివాసులు స్పెషల్ కలెక్టర్, డిఆర్ఒ హోదాల్లో పని చేశారని, పుల్లయ్య డిప్యూటీ కలెక్టర్‌గా, సుబ్బారెడ్డి సీనియర్ అసిస్టెంట్‌గా అనేక కీలకమైన బాధ్యతలను నిర్వహించారన్నారు. వీరందరూ ఒకే రోజు విరమణ పొందడం రెవెన్యూ సర్వీసులో వారి బాధ్యతాయుతమైన సేవలను గుర్తు చేస్తుందని చెప్పారు. జీవితంలో ప్రతి వ్యక్తికీ కుటుంబం అనేది ఒక బాధ్యతాయుతమైన బంధం అని, విరమణ తర్వాత ఎలాంటి ఉద్యోగ ఒత్తిళ్ళు లేని, ప్రశాంత శేష జీవనాన్ని కుటుంబ సభ్యులతో గడిపేందుకు ప్రాధాన్యతని వ్వాలన్నారు. సమాజంలో పేదరికాన్ని పూర్తిగా తుడిచి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పి-4 విధానంలో భాగస్వామ్యం అవుతూ విశ్రాంత జీవితంలో సమాజ సేవ చేస్తూ కూడా తరిం చవచ్చన్నారు. ఎంతో కాలం పాటు ఉద్యోగ జీవితంలో పై అధికారులకు సహకారం అందించిన ఉద్యోగులను జీవితాంతం గుర్తుం చుకుంటారన్నారు. విరమణ ప్రతి ఉద్యోగికి ఒక మధుర జ్ఞాపకం అని, అలాంటి రోజును ఆనందంగా గడిపేలా ఉద్యోగులు అందరూ బాధ్యతాయుతంగా పనిచేసేయాలని, ఉద్యోగ కాలమంతా కర్తవ్య నిబద్ధతతో పని చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ శ్రీనివాసులు, పుల్లయ్య, సుబ్బారెడ్డిని శాలువా, పూలమాలలతో సన్మానం చేశారు. ఆయా విభాగాల ఉద్యోగులు జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్ఒ వెంకటపతి, జిఎన్ఎస్ఎస్ నూతన స్పెషల్ కలెక్టర్ నీలమయ్య, సిపిఒ హాజరతయ్య, డిప్యూటీ కలెక్టర్ శాంతమ్మ, అన్ని సెక్షన్ల సూపరింటెండెట్లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీకి జీతాలు పెంచాలి

మంత్రి పార్థసారథికి వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టు ప్యాకల్టీ

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్‌ఐటిలో పని చేస్తున్న కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీ ఉద్యోగులకు జీతాలు పెంచాలని కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీ గెస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నజీర్ హుసేన్ కోరారు. ఆ మేరకు సోమవారం విజయవాడలో మంత్రి పార్థసారథిని నజీర్ హుసేన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో జాయిన్ అయిన కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీకి ఉద్యోగంలో చేరే సమయంలో రూ.25 వేలు ఇచ్చారన్నారు. కాంట్రాక్టు ప్యాకల్టీగా ఏడేళ్లుగా ఉద్యోగం చేస్తున్నా.. ఇప్పటి వరకు ఆర్జీయూకేటీ పైసా కూడా జీతం పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గెస్ట్ ఫ్యాకల్టీ అనే డిసిగ్నేషన్ ఇచ్చారని, మా తర్వాత సెలెక్ట్ కాబడిన అభ్యర్థులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి ఇచ్చారని చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగులకు రావల్సిన బెనిఫిట్స్ ఏవీ తమకు వర్తింపజేయలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. జిఒ నంబర్ 110 ప్రకారం బేసిక్ పేమెంట్ రూ.33 వేలు, యాన్యువల్ ఇంక్రిమెంట్ రూ.1000 కలిపితే కాంట్రాక్టు ప్యాకల్టీ ఉద్యోగులకు రూ.39 వేలు జీతం రావాల్సి ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం కాంట్రాక్టు ప్యాకల్టీని గుర్తించి జీతాలు పెంచి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మంత్రి స్పందిస్తూ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు నజీర్ పేర్కొన్నారు.

మహిళలకు రక్షణ శక్తి యాప్ : సిఐ బాషా

ప్రజాశక్తి - చాపాడు

మహిళలకు శక్తి యాప్ రక్షణ కల్పిస్తుందని కడప మహిళా పోలీస్‌స్టేషన్ సిఐ బాషా తెలిపారు. మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి అధ్యక్షతన సోమవారం మహిళల భద్రత హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బాషా మాట్లా డుతూ శక్తి యాప్ ఉపయోగాల గురించి వివరించారు. మహిళల రక్షణకు ఇది ఎంతగానో దోహదపడుతుందనే విషయాన్ని విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ఎలా పనిచేస్తుందో ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. మహిళల హక్కులు, సంబంధిత చట్టాలు, వాటి అమలు ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శుభాన్ సాహెబ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, ఆంగ్ల విభాగ అధ్యాపకులు రాధారాం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ బాషా

ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరు..?

రక్షణలేని స్కూల్ వ్యాన్ పక్కను ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని విద్యార్థుల తల్లి దండ్రులు ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలోని పెద్ద పసుపల రోడ్డు బాలాజీ హైస్కూల్ కాంపౌండ్ పక్కనే విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కంచె వేయడం మరిచారు. జమ్మలమడుగు - పెద్ద పసుపల ప్రధాన రహదారి, బైపాస్ రోడ్డు, రైల్వేస్టేషన్‌కు, టీచర్స్ కాలనీకి వెళ్లేందుకు అనేక మంది నిత్యం ప్రయాణిస్తూంటారు. అంతేకాక మూగ జీవాలు వెళ్తుంటాయి. పొరపాటున మూగ జీవాలు గడ్డి కోసం వెళ్లి ప్రమాదంలో పడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. పక్కనే స్కూల్ కూడా ఉంది. పిల్లలు ఆడుకుంటూ ఉన్న సమయంలో ఆట వస్తువులు పొరపాటున పడిన అక్కడి వెళ్లి తొందరపాటులో తెచ్చుకునేందుకు ప్రయత్నం చేస్తారు. ఆ ప్రయత్నంలో ఏదైనా జరగరానిది జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ యాజమాన్యాన్ని వివరణ అడిగితే.. ప్రమాదం జరిగేందుకు చాలా అవకాశాలు ఉన్నాయి. పిల్లలు ఆడుకునే సమయంలో, వ్యాన్‌కు పిల్లలను ఎక్కించే సమయంలో దిగే సమయంలో వాచ్‌మెన్‌ను కాపలా పెట్టిస్తున్నామన్నారు. గతంలో ఒక పిల్లవాడు పొరపాటున ఇదే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురైనాడు. విద్యుత్ శాఖ అధికారులకు, లైన్‌మెన్‌లకు పలుమార్లు చెప్పినా స్పందించడం లేదు. ఏమైనా ప్రమాదం జరిగితే మమ్మల్ని తల్లిదండ్రులు వచ్చి అడుగుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఏదైనా ప్రమాదం జరగక ముందే ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె వేయాలని పలువురు సూచిస్తున్నారు.

జిఎస్‌టిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కడప అర్బన్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

ఆంధ్రప్రదేశ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంపీలావు కృష్ణదేవ రాయలు మాట్లాడుతూ ప్రజల సమస్యలే పరమా విధిగా భావించి వాటిని పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొ న్నారు. ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే వాటిని ఎప్పటికప్పుడూ ఎంపీలు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకుని వచ్చి వాటిని పరిష్కరించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి మూల కారణం జిఎస్‌టి అని, జిఎస్‌టి ద్వారా ప్రతినెల ప్రభుత్వానికి లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. జిఎస్‌టి ప్రాక్టీషనర్స్ అటు ప్రభుత్వానికి ఇటు వ్యాపారస్తులకు మధ్య వారధులుగా ఉంటూ ఎనలేని సేవలు చేస్తున్నారని తెలిపారు. వారి సేవలు ప్రశంసనీయమని చెప్పారు. పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రస్తుత అసోసియేషన్ గౌరవ సలహాదారులు పఠాన్. షరీఫ్ ఖాన్ మాట్లాడుతూ గతంలో జిఎస్‌టిలో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ కూడా ఆర్థిక మంత్రి జిఎస్‌టి కౌన్సిల్ కు తీసుకెళ్లి 90 శాతం సమస్యలను పరిష్కరించానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎప్పటికప్పుడూ సమస్యలు జిఎస్టి కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తున్నానని, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రస్తుత అధ్యక్షులు డి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎపిటిపిసిఎ సభ్యుల మేలే తమ శ్రేయస్సు అని, ప్రతి సభ్యుడు కూడా తన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తమ కుటుం బాలను పోషించుకుంటూ, జిఎస్‌టి రిటర్న్ ఫైల్ చేయడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

పడకేసిన పారిశుధ్యం..రోడ్లపైనే మురుగు

సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని ప్రజల్లో ఆందోళన.. పట్టని పాలకులు, అధికారులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్

ప్రొద్దుటూరు మండలంలోని సోములవారిపల్లె పంచాయతీలో పారిశుధ్యం పడకేసింది. గ్రామంలో ఎటుచూసినా మురుగు నీరు స్తంభించిపోయింది. ప్రధాన రహదారులపై డ్రెయినేజీ ప్రవహిస్తోంది. ఆ నీటిలోనే సోములవారిపల్లె పంచాయతీ ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నా రులు, వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో సోములవారిపల్లె పంచాయతీలో పారిశుధ్యం అధ్వా నంగా మారడంపై ప్రజలు కొన్నేళ్లుగా ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో రోడ్ల పక్కన కాలువల వ్యవస్థ లేకపోవడంతో నీరంతా రోడ్ల మీదకే చేరుతుంది. మురుగు పచ్చగా మారి దోమలు వృద్ధి చెందడంతోపాటు దుర్వాసన వెదజల్లుతోంది. పంచాయతీ పాలకులు, అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు తమ బాధలు వర్ణనాతీతమని ప్రజలు వాపోతున్నారు. కనీసం బ్లీచింగ్ కూడా చల్లడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. సచివాలయానికి వచ్చే అధికారులు గ్రామం లోపలకు రాకుండా అటు నుంచి అటే వెళ్లిపోతున్నారు. తమ బాధలు ఎవరికీ పట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సోము లవారిపల్లె పంచాయతీ అధి కారులు స్పందించి గ్రామంలో రోడ్లకు ఇరువైపులా కాలువల తవ్వకంతోపాటు మురుగు నిల్వ లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పీర్ల చావిడిని ప్రారంభిస్తున్న ఎంపీ, మండల నాయకులు

గ్రామ సమస్యలను పరిష్కరిస్తా : ఎంపీ

ప్రజాశక్తి - వేముల

గ్రామ సమస్యలను తన దృష్టికి తెస్తే వాటిని అధికారుల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పెద్ద జూటూరు గ్రామ పంచాయతీలోని ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన మస్తాన్ స్వామి పీర్ల చావిడిని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ గ్రామ ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, జడ్పిటిసి కోకటం వెంకట బయపురెడ్డి, మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము), మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ ఎవరూ అధైర్యపడద్దని, మీ వెంట నేనుంటానని భరోసా ఇచ్చారు. సమస్యలను సంబంధిత అధి కారులకు ఫోన్ ద్వారా తెలిపి వెంటనే పరిష్కరించాలని సూచించారు.

ఎమర్జెన్సీ గురించి మాట్లాడడం శోచనీయం

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ఎమర్జెన్సీపై మాట్లాడే నైతిక హక్కు ప్రధాని మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేదని, ఇరువురు పదేపదే ఎమర్జెన్సీపై మాట్లాడడం శోచనీయమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఎమర్జెన్సీకి బ్రహ్మరథం పట్టారని చెప్పారు. 1977లో ఎమర్జెన్సీ సమయంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 42 స్థానాలకుగానూ 41స్థానాల్లో తెలుగు ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించినట్లు గుర్తు చేశారు. ఎమర్జెన్సీని ఎత్తివేసిన తర్వాత 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 స్థానాల్లో ఇందిరా కాంగ్రెస్ 175 స్థానాలలో గెలిచిందని చెప్పారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ తరపున చంద్రబాబు చంద్రగిరి నుండి గెలిచినట్లు చెప్పారు. దేశంలో పరిస్థితులు బాగాలేని కారణంగా రాజ్యాంగంలోని 352 అధికరణ ప్రకారం రాజ్యాంగ బద్ధంగా ఇందిరమ్మ ఎమర్జెన్సీని ప్రకటించిందని ఆయన వివరించారు. పరిస్థితులు చక్కబడగానే ఇందిరమ్మనే ఎమర్జెన్సీ ఎత్తివేసి ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరిపించారని పేర్కొన్నారు. దేశం, రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తులసిరెడ్డి చెప్పారు.

పూడికతీత పనులు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్

మురుగు కాలువలో పూడికతీత పనులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లె గ్రామంలో మురుగు కాలువలు అధ్వానంగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శి సుమలత, సర్పంచ్ సరోజమ్మ పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సోమవారం జెసిబి యంత్రంతో పూడికను పూర్తిగా తొలగించే ఏర్పాట్లు చేపట్టారు. కొన్నేళ్లుగా గ్రామ ప్రధాన రహదారి వెంబడి ఉన్న పంట కాలువలలో డ్రెయినేజీ నీరు ప్రవహిస్తూ కాలువలు పూర్తిగా నిండిపోయాయి. వర్షం వచ్చినప్పుడు నీరు ఇళ్ల చుట్టూ నిల్వ ఉంటుంది. దీంతో ప్రజలు అనారోగ్యబారిన పడుతున్నారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు పూడికతీత చేపట్టారు. దెబ్బతిన్న వీధి కుళాయిలకు మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హజరత్‌రెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

'నాఫెడ్'కు భూమి కేటాయింపునకు చర్యలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరులో నాఫెడ్ సంస్థకు భూమి కేటాయింపు చేయాలని కలెక్టర్ శ్రీధర్ తహశీల్దార్ రాజసింహ నరేంద్రను అదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 5.08 ఎకరాల స్థలాన్ని హద్దులు చూపి నాఫెడ్ సంస్థకు అప్పగించేందుకు తహశీల్దార్ చర్యలు చేపట్టనున్నారు. కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా సోమవారం మైదుకూరు తహశీల్దార్‌ను స్థానిక రైతు సంఘం నేతలు కలిసి ధన్యవాదాలు తెలిపారు. తద్వారా రైతులకు ఎంతో ఉపయోగమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిపివి ప్రతాప్‌రెడ్డి, ఎ.శేఖర్‌రెడ్డి, బి.సి. గుర్రప్ప, జి.రాజమోహన్ రెడ్డి, బండి రెడ్డయ్య పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ మంత్రిని కలిసిన యుఇఐయు నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను యుఇఐయు రాష్ట్ర నాయకులు సోమవారం చిలకలూరిపేటలోని వారి నివాసంలో కలిశారు. రాష్ట్ర నాయకత్వం జెఎల్ఎం గ్రేడ్ - 2 సమస్యలైన బయోమెట్రిక్, వార్డు విలేజ్ సమస్యలు, రేషనలైజేషన్, వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్, రెగ్యులేషన్స్, టైం స్కేల్, ఎఎల్ఎంలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, కారుణ్య నియామకాలలో ట్రాన్స్‌కో ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని మంత్రిని కోరారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. విద్యుత్ సంస్థలో విలీనం చేయడం విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. త్వరలోనే ఏ విషయం తెలి యజేస్తామన్నారు. జెఎల్ఎం గ్రేడ్-2 ఎనర్జీ అసిస్టెంట్లు ప్రమాదాల బారిన పడి చికిత్స నిమిత్తం బయట రాష్ట్రాలకు వెళ్తే లక్షల్లో ఖర్చు అవుతున్నదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ఖర్చును భరించే స్తోమతలేక జేఎల్ఎం గ్రేడ్లు ఎంతో మంది ప్రాణాలను కోల్పోయారని, అంగవైకల్యం బారిన పడితే చం దాలు వేసుకుని చికిత్సను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొ న్నారు. ఈ విషయపై మంత్రి స్పందిస్తూ సచివాలయ సిబ్బందితో మాట్లాడి వెంటనే చీఫ్ సెక్రటరీతో ఈ విషయం చర్చించి జేఎల్ఎం గ్రేడ్ టు ఎనర్జీ అసిస్టెంట్లకు చికిత్స నిమిత్తం ఏ రకంగా చేస్తే న్యాయం చేయగలము ఆరా తీశారు. చీఫ్ సెక్రటరీ తో మాట్లాడించి తగు చర్యలు తీసుకోమని ఆదేశించారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గ్రేడ్ 2 కన్వీనర్ పెంచల ప్రసాద్, రాష్ట్ర నాయకులు నాయబ్ రసూల్, రాజయ్య, గ్రేటు నాయకులు ప్రసన్న, సునీల్, అనిల్ ,శీను పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం-ప్రజలపక్షం
వైద్యరంగ
ప్రత్యేక సంచిక
ఎడివిటి ఫీచర్ -వైఎస్ఆర్ కడప/అన్నమయ్య
01.07.2025 మంగళవారం

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్ అంటే ధైర్యం...
డాక్టర్ అంటే దైవం... డాక్టర్ అంటే ఆయువు...
డాక్టర్ అంటే సైన్యం... వైద్యవృత్తిలో వున్న
ప్రతిఒక్క డాక్టర్‌కి ఇదే మా హృదయపూర్వక
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

నల్లంశెట్టి నాగార్జున
రాయలసీమ జోన్-1 డాక్టర్ సెల్ కమిటీ సభ్యులు,
జనసేన, జమ్మలమడుగు, వైఎస్ఆర్ కడప జిల్లా.
లావణ్య క్లీనిక్
పలగాడి మోటు, జమ్మలమడుగు.

వైద్యులకు ఆదర్శం బిసి రాయ్

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

సమాజంలో ఉన్న వృత్తులూ దేనికదే ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. వైద్య వృత్తి మాత్రం మిగతా వాటికి భిన్నంగా పవిత్రమైనదిగా చెప్పవచ్చు. ఎందుకంటే మరణపు చివరిటంచులదాకా వెళ్లిన వారి ప్రాణం నిలిపే శక్తి వైద్యునికే ఉంది. ఈ ప్రాణదాతల కోసం కేటాయించినదే 'డాక్టర్స్ డే'. మన సంప్రదాయాలు, సంస్కృతుల్లో భాగంగా పండగలు ఎలా నిర్వహించుకుంటున్నామో అలాగే ప్రత్యేక దినోత్సవాలను జరుపుకోవాల్సిన అవసరం ఉంది. వీటిద్వారా గత స్మృతులను గుర్తు చేసుకుని దినోత్సవాల ప్రాధాన్యతను భావితరాలకు స్ఫూర్తిగా అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మానవసేవే పరమావధిగా సాగే వైద్యవృత్తిలో ఎంతగా సేవానిరతి కలిగి ఉంటే అంతటి గొప్ప వైద్యునిగా గుర్తింపు లభిస్తుంది. అలాంటి వారు చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచి కీర్తి పొందుతారు. అలాంటి వ్యక్తే డాక్టర్ బిదన్ చంద్రరాయ్ (బిసిరాయ్). మన దేశంలో వైద్య రంగానికి ఎనలేని సేవలందించారు. వైద్య రంగానికే వన్నె తెచ్చారు. ఆయన జన్మదినం, మరణించిన రోజు ఒకే తేదీ కావడం గమనార్హం. అదే జులై ఒకటి.. ఆయన సేవలకు గుర్తుగా ఆ రోజున డాక్టర్స్‌డే నిర్వహించుకుంటున్నాం.

(మిగతా 2లో)

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ... నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ సి.సునీల్
M.D.(GEN) MED.,
మెడికల్ స్పెషలిస్ట్ & డయాబెటాలజిస్ట్
Ex.Asst. Professor,
Narayana Med.College
Ex.Registrar, Cardiology Dept. NIMS, Hyd.
డా॥ సి.సుధాకర్
MBBS
సీనియర్ ఫిజిషియన్
మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్,
టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి,
టిడిపి నగర నియోజకవర్గ అబ్జర్వర్
శ్రీ బాలాజీ హాస్పిటల్స్
2/587, శంకరమఠం వీధి, రాజంపేట. ఫోన్: 08565-240288

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
పక్షవాతం వచ్చి చేయి కాళ్ళు సచ్చుపడితే మంచంకే పరిమితం అవ్వాల? ఈ అపోహని మొట్టమొదట మన ప్రొద్దుటూరులో ఎంతో మందిలో తొలగించారు డా॥ ఆర్.జయచంద్రారెడ్డి గారు ఎన్నో పక్షవాతం కేసులను వచ్చిన నాలుగు గంటలలోపే గుర్తించి త్రోంబోలైసిస్ ఇంజక్షన్ ఇచ్చి తిరిగి మామూలుగా నడిచేలాగా చేశారు. అతి తక్కువ ఖర్చుతో తిరిగి వారి దినచర్యలను సజావుగా సాగేలా చేశారు. చిన్నపిల్లల్లో మెదడుకు సంబంధించి వివిధ రకాల జన్యుపరమైన ఎక్కడ నయం కాని సమస్యలను అత్యాధునిక రక్తపరీక్షల ద్వారా కనుగొని చికిత్స అందించి ఎంతో మంది చిన్నారుల మరియు తల్లిదండ్రుల జీవితాల్లో వెలుగుల్ని నింపారు.

ప్రత్యేకతలు :
❖మూర్ఛ వ్యాధి పరీక్షలు (E.E.G.)
❖నరములకు సంబంధిత కంప్యూటర్ కరెంట్ పరీక్ష (Nerve Condition Studies) ❖Botox Theraphy
❖ఫిజియోథెరపి వైద్య సదుపాయం కలదు.
వైద్యసేవలు :
❖పక్షవాతం ❖మూర్ఛ/ఫిట్స్
❖మూతి వంకర ❖నరాల బలహీనత
❖తిమ్మిర్లు ❖కండరముల జబ్బులు
డా॥ఆర్.జయచంద్రారెడ్డి
M.B.B.S., M.D. DM(Neurology)
న్యూరో ఫిజిషియన్
1) పక్షవాతం వచ్చిన 4.30 గంటలలోపు (Thrombolysis) చికిత్స (ప్రత్యేకమైన సూదిమందు) (రక్తం గడ్డ కరుగుటకు) అందుబాటులో ఉండును.
2) చిన్న పిల్లలకు ఎదుగుదల లోపం, జన్యు సంబంధిత వ్యాధులు, మూర్ఛ వ్యాధులకు ప్రత్యేకంగా చూడబడును.
VENKATA RADHYA NEUROCARE PRODDATUR
వెంకట రాధ్య న్యూరో కేర్
9/397, ఈశ్వర్ గ్యాస్ ఏజెన్సీ ప్రక్కన, హోమస్‌పేట, ప్రొద్దుటూరు. సెల్: 8519901459.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ... నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ వెంకటరమణ
వెంకట రమణ హాస్పిటల్
రాజంపేట, అన్నమయ్య జిల్లా.

వైద్యులకు ఆదర్శం బిసి రాయ్

(మొదటి పేజీ తరువాయి) ప్రతి ఏటా జులై ఒకటో తేదీన డాక్టర్స్ డే నిర్వహిం చుకుంటున్నాం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరంతర సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అనుక్షణం ఆరోగ్యాన్ని. శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే డాక్టర్‌కు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. ఆ ప్రాణదాతలు పోసే ఊపిరితో గుండెల నిండుగా కృతజ్ఞతలు నింపుకుని పదేపదే గుర్తుచేస్తూ ఉండేందుకు వారికోసం ప్రపంచమంతా ఒక రోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్‌డే.

డాక్టర్స్‌డే చరిత్ర

జార్జియాలోని విండార్లో డాక్టర్ చార్లెస్ బి.తల్మండ్ గొప్ప వైద్యుడు. ఆయన రోగుల కోసం చేస్తున్న సేవను చూసి ఆయన భార్య బ్రౌన్‌తల్మండ్ ఆశ్చర్య పోయింది. డాక్టర్లు రోగుల కోసం తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి నిరంతరం వారు పడుతున్న తపన, చేస్తున్న సేవలకు గుర్తుగా వారి గౌరవార్థం సంవత్సరంలో ఒక రోజును కేటాయించింది. వారి సేవలను మననం చేసుకుంటూ కృతజ్ఞతగా శు భాకాంక్షలు చెప్పాలని భావించింది. విండార్లో 1933 మార్చి 30న తొలి డాక్టర్స్ డేను పాటించారు. ఆరోజున గ్రీటింగ్ కార్డులు పంపడం, అసువులు బాసిన డాక్టర్లకు పూలతో నివాళు లర్పించటం ద్వారా తొలి డాక్టర్స్ డే నిర్వహించారు. యుఎస్‌లో 1958 మార్చి 30న డాక్టర్స్‌డే పాటిస్తూ ప్రతినిధుల సభ తీర్మానించింది.

మార్చి 30వ తేదీని నేషనల్ డాక్టర్స్‌డేగా పాటించాల్సిందిగా 1990 అక్టోబర్ 30న జార్జిబుష్ చట్టం చేశారు. మన దేశంలో భారత దేశంలో ప్రతి ఏటా జులై 1న నేషనల్ డాక్టర్స్‌డే పాటిస్తున్నాం. ప్రముఖ డాక్టర్ బిదన్‌చంద్ర రాయ్ గౌరవార్థం ఈ రోజును నిర్ణయించారు. ఈయన 1882 జులై 1న బీహార్‌లోని పాట్నా జిల్లాలో ఉన్న బకీంపూర్‌లో జన్మించారు. తండ్రి పేరు ప్రకాష్ చంద్ర. బిసి రాయ్ 14వ ఏటే తన తల్లిని కోల్పోయారు.

అవివాహితుడైన డాక్టర్ బిసి రాయ్ తన ఆస్తులతో పాట్నాలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు దానిని అంకితం చేశారు. 1909-11 మధ్య ఇంగ్లాండ్‌లో వైద్యవిద్య పూర్తిచేసుకుని 1911లో భారతదేశానికి వచ్చి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. జాదవ్‌పూర్ టిబి హాస్పటల్. ఆర్‌జి. బార్ వెడికల్ కాలేజ్ , కమలా నెహ్రూ హాస్పటల్, విక్టోరియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పటల్ మొదలగు వైద్య, ఆరోగ్య సంబంధిత సంస్థలను నెలకొల్పి వాటిద్వారా అపారమైన సేవలందించారు. 1926లో ప్రత్యేకంగా మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ పేరుతో వైద్యశాలను ఏర్పాటుచేసి మహిళల కోసం నర్సింగ్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేశారు.

రాజకీయ రంగంలో డాక్టర్ బిసి రాయ్

1925లో రాజకీయ రంగప్రవేశం చేశారు. బారక్‌పూర్ అసెంబ్లీ నుంచి పోటీచేసి ప్రముఖుడైన "గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్‌గా" పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీపై గెలుపొందారు. 1922-28 మధ్య కలకత్తా మెడికల్ జర్నల్‌కు సంపాదక బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, కలకత్తా మేయర్‌గా, 1942లో కోల్‌కత్తా విశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్‌గానూ 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రెసిడెంట్‌గానూ ఎన్నికయ్యారు. విద్యావైద్య రంగాల్లో ఆయన సేవలకు గౌరవార్థం 1944లో డాక్టరేట్ పొందారు.

1948 జనవరి13వ తేదీన పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్య మంత్రిగా పదవి చేపట్టారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న వరించింది. భారత ప్రభుత్వం 1962లో జులై1వ తేదీన ఆయన గౌరవార్థం డాక్టర్స్‌డేగా నిర్వహించాలని ప్రకటించింది. 1976నుంచి వివిధ రంగాలలో సేవలందించిన వారికి డాక్టర్ బిసి రాయ్ పేరుమీద అవార్డులను ప్రదానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు డాక్టర్ బిసి.రాయ్ ఆదర్శ ప్రాయులు. ఆ మహానుభావుని ఆదర్శాలను నేటి వైద్యులు ఆచరించాలని కోరుకుంటున్నాం.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా
మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా
ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్స్ అందరికీ
హృదయపూర్వక డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

డా॥ బి. సోమశేఖర్ రెడ్డి
ఎముకలు, కీళ్ళు,
నరములు మరియు వెన్నెముక
శస్త్ర చికిత్స నిపుణులు

గగన ఆర్థోపెడిక్ హాస్పిటల్
ఎస్‌వి డీలక్స్ రోడ్డు, పీలేరు. సెల్ : 9885715141

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ప్రజలకు విశిష్ట వైద్యసేవలు అందిస్తున్న
డాక్టర్స్‌కు శ్రేయోభిలాషులకు, మిత్రులకు,
మా కస్టమర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

డా॥ సి.రవీంద్ర నాయుడు
డా॥ జెడ్. సృజన్ మరియు హాస్పిటల్ సిబ్బంది

డా॥సి.ఆర్.నాయుడు హాస్పిటల్
కదిరి రోడ్, గేటుదగ్గర, గాలివీడు-516 267, అన్నమయ్య జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తు
ప్రజలకు తమ సేవలను
అందిస్తూ వృత్తినే దైవంగా భావించి పనిచేస్తున్న
వైద్యులందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ప్రజాశక్తి అభిమాని
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వల్లూరు మం॥.

చదవండి!
చదివించండి !!
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ప్రజాశక్తి! రా!

గొంతులేని వాళ్ల గోడు
తెలపడానికి రా!
డంబాలను, ఆడంబరాలను
హతమ ర్చడానికి
అబద్ధాల చీకట్ల మీదికి స్వేచ్ఛా
స్వతంత్రపు
స్వర్ణకాంతులు ప్రసరించడానికి
ప్రపంచాన్ని మార్చడానికి
ప్రజాశక్తి!రా!
- మహాకవి
శ్రీశ్రీ

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ
ప్రజలకు నిత్యం తమ సేవలందిస్తూ
వృత్తే దైవంగా భావించి
పని చేస్తున్న వైద్యులందరికీ
డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ డి.విజయశేఖర్
BHMS.,
సీనియర్ జనరల్ ప్రాక్టీషనర్
సంజీవిని హాస్పిటల్,
కదిరి రోడ్డు, పోలీస్ స్టేషన్ ఎదురుగా,
గాలివీడు-516 267, అన్నమయ్య జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
పవిత్రమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ
ప్రజలకు నిత్యం తమ సేవలందిస్తూ
వృత్తే దైవంగా భావించి పని చేస్తున్న
వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ జి.పురుషోత్తం రెడ్డి
BHMS., MD(AM)
సర్జన్, గాలివీడు

జి.పి.ఆర్. నర్సింగ్ హోమ్
గేటు సర్కిల్, గాలివీడు - 516267, అన్నమయ్య జిల్లా.

నాణ్యమైన వైద్య సేవలకు పెద్దపీట

హృద్రోగులకు ఉచిత సేవలు
డిసిహెచ్‌ఎస్ కో-ఆర్డినేటర్ వై.హిమదేవి వెల్లడి

ముఖాముఖి..

ప్రజాశక్తి - కడపప్రతినిధి

కమ్యూనిటీ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలకు పెద్దపీట వేస్తున్నాం. రాష్ట్రప్రభుత్వం రీస్ట్రక్షరింగ్ పాలసీ ద్వారా కార్డియాలజీ మొదలుకుని స్పెషలిస్టు వైద్యుల నియామకాలను చేసింది. గుండెపోటు లక్షణాలను గుర్తించిన వెంటనే సిహెచ్‌సిలను సంప్రదిస్తే రూ.45 వేలు విలువ కలిగిన త్రాంబోలైసిస్ అనే ఇంజెక్షన్ ఇస్తాం. దీని ద్వారా గుండెపోటు ప్రమాదం నుంచి బయట పడే అవకాశం ఉంది. గుండెపోటు వైద్యంతోపాటు ఇతర వైద్య సేవల్లో డయాగ్నోసిస్‌కు సంబంధించిన ఎంఆర్‌ఐ, సిటి, టిఫాస్కాన్, అల్ట్రాసౌండ్ సహా అత్యాధునిక లూనార్ ఆపరేషన్ థియేటర్ల సదుపాయాలను అందుబాటులోకి తెచ్చాం. గైనిక్, యండి, సర్జరీ, పీడియాట్రిక్, కార్డియాలజీ, హౌస్ సర్జన్ తదితర నిష్ణాతులైన వైద్యులతో సేవలను మెరుగు పరుస్తున్నామని పేర్కొంటున్న సందర్భంగా డిసిహెచ్‌ఎస్ జిల్లా కో-ఆర్డినే టర్ డాక్టర్ వై.హిమదేవితో ముఖాముఖి...

కమ్యూనిటీ ఆస్పత్రుల్లో వైద్య ప్రమాణాలను వివరించండి?

జిల్లాలోని కమ్యూనిటీ ఆస్పత్రులను మెరుగైన వైద్యసేవలకు చిరు నామాగా నిలిపాం. గతంలో జిల్లాలోని కమ్యూనిటీ ఆస్పత్రుల్లో ఎక్కువ బి. సి గ్రేడ్ కేటగిరీలు ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా సి కేటగిరీ సేవలు కలిగిన ఆస్పత్రి ఒక్కటి కూడా లేకపోవడాన్ని గమనించాలి. భవిష్యత్‌లో ఎ గ్రేడ్ కేటగిరీ ఆస్పత్రుల సంఖ్యను పెంచాలనే కృతనిశ్చయంతో ముందుకెళ్తున్నాం.

మెరుగైన వైద్యసేవలకు తీసుకుంటున్న చర్యలేమిటి?

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు గత నెలలో ఇచ్చిన ర్యాకింగ్‌లో ఎ, బి గ్రేడ్ కేటగిరీలతో ముందంజలో ఉన్నాం. అన్ని కేటగిరీల్లో ఉత్తమ పనితీరును కనబరిచాం. కమలాపురం, పోరుమామిళ్ల సిహెచ్‌సిల్లో గైనకాలజిస్టులను నియమించడమైంది. దీంతో రాబోయే రోజుల్లో మరింత మెరుగైన వైద్యసేవలు అందించడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నాం.

గుండెవ్యాధుల నివారణ చర్యలేమిటి?

ఎమర్జెన్సీ మెడికల్ కేర్ ప్రోగ్రామ్ కింద గుండెపోటును గుర్తించిన రోగులకు గంటలోపు త్రాంబోలైసిస్ ఇంజెక్షన్‌ను ఇస్తాం. ఇప్పటి వరకు 60పైగా త్రాంబోలైసిస్ ఇంజెక్షన్లు ఇవ్వడమైంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన గ్రామీణులు గుండెపోటు లక్షణాలను గుర్తించిన వెంటనే సిహెచ్‌సిలను సంప్రదించాలి. జిల్లా కేంద్రంలోని నిష్ణాతులైన వైద్యుల సహకారంతో సేవలు అందిస్తాం. వైద్యనిపుణుల సూచనల సహాయంతో రూ.45 వేల విలువ కలిగిన టెన్‌క్టిప్లేస్ ఇంజెక్షన్ ఇవ్వడం ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంది.

కార్డియాలజీ పరికరాల ఏర్పాటుపై మీరేమంటారు?

జిల్లాలోని తొమ్మిది సిహెచ్‌సిల్లో ట్వెల్వ్‌లీడ్ ఇసిజిలు, డీఫిబ్రి లేటర్స్, సంబంధిత ఇంజెక్షన్లు, మందులను అందుబాటులోకి ఉంచాం. జిల్లాకు 16 సెల్‌ఫోన్స్ పంపిణీ చేశామని తెలిపారు. హృద్రోగ లక్షణాల బారిన పడిన రోగులు కలిగిన సిహెచ్‌సిల నుంచి కార్డియాలజీ వైద్య నిపుణుల సెల్ ఫోన్స్‌కు మోగుతూనే ఉంటుంది. ఈమేరకు వైద్య సిబ్బందికి శిక్షణను సైతం పూర్తి చేశాం.

సిహెచ్‌సి ఆస్పత్రులు ఎన్ని?

ఉమ్మడి జిల్లా పరిధిలో ఏడు సిహెచ్‌సి ఆస్పత్రులున్నాయి. వీటితోపాటు ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రి, పులివెందుల ఏరియా ఆస్పత్రి ఉన్నాయి. ఇందులో సుమా రు 24 రకాల వైద్యసేవలు అందు బాటులో ఉంచడమైంది.

ఓపి సేవల వివరాలు తెలపండి?

జిల్లాలోని తొమ్మిది సిహెచ్‌సి ఆస్పత్రుల్లో నెల వారీగా 1,13,466 ఔట్‌పేషెంట్లకు వైద్యసేవలు అందుతున్నాయి. 89 శాతం సేవల్లో పెరుగుదల కనిపిస్తోంది. వీటితోపాటు సుమారు 24 రకాల ల్యాబ్, ఎక్స్‌రే సేవలు అందుబాటులో ఉంచడమైంది.

ఐపి సేవల గురించి చెప్పండి?

డిసిహెచ్‌ఎస్ పరిధిలో ఏప్రిల్‌లో 12,199 మంది ఇన్‌పేషెంట్ రోగులు ఉన్నారు. గతంలో 106 శాతం ఆపరేషన్స్ పెరగడం గమనార్హం. ఇందులో ఆపరేషన్స్, ఎఫిఎస్ డెలివరీస్, లాబ్‌టెస్ట్‌ల సంఖ్య అమాంతంగా పెరిగింది.

అత్యాధునిక వైద్యసేవలను వివరించండి?

హైరిస్క్ గర్భిణులు, అనీమియా రోగులకు సెకెండరీ హెల్త్‌కేర్ హాస్పిటల్స్‌లో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తేవడమైంది. అనీమియా రోగులకు ఐరన్, సుక్రోస్ ఇంజెక్షన్స్, బ్లడ్‌ట్రాన్స్‌ఫర్మేషన్ సదుపాయాలున్నాయి. సిజేరియన్ ఆపరేషన్స్, డెలివరీస్ నిర్వహణకు అవసరమైన అత్యాధునిక పరికరాలు, లూనార్ ఆపరేషన్ థియేటర్ వంటి అత్యా దునిక సదుపాయాలు ఉన్నాయి. వీటి సహాయంతో కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందించేందుకు సిద్ధమవుతున్నాం.

డయాలసిస్ కేంద్రాల గురించి చెప్పండి?

జిల్లాలో ప్రొద్దుటూరు, పులివెందుల సిహె చ్‌సిల్లో డయాలసిస్ కేంద్రాలున్నాయి. తాజాగా బద్వేల్ సిహెచ్‌సిలో డయాలసిస్ కేంద్రం ఏర్పా టుకు ప్రతిపాదనలు పంపించాం. ఇన్‌స్టాల్ చేశాం పిపిపి మోడ్‌లో ప్రయివేటు సంస్థకు నిర్వహణ బాధ్యతలను అప్పగించాల్సి ఉంది.

సమతుల్య ఆహారంతో ఎముకలు, కీళ్ల వ్యాధులు దూరం

- ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణులు డాక్టర్ ఎం.రమేష్

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

ఇంటికి స్తంభాలు ఏ విధంగా ఉపయోగపడతాయో శరీరానికి ఎముకలు ఆ విధంగా ఉపయోగపడతాయని ప్రముఖ ఎముకలు ,కీళ్ల వ్యాధుల నిపుణులు డాక్టర్ ఎం రమేష్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ రమేష్ ప్రజాశక్తితో మాట్లాడారు .ఎముకలతో పాటు కండరాలు, నరాలు కలిస్తేనే మానవ దేహం అన్నారు. ఎముకలు గట్టిపడటానికి మాంసకృత్తులు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని పేర్కొరు. గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులు మంచి ఆహారం అన్నారు. సమతుల్యమైన ఆహారంతో పాటు రోజూ సరైన వ్యాయామం చేయాలి. రోజు కనీసం ఒక గంట పాటు నడకతో పాటు చిన్న చిన్న వ్యాయామాలు చేయాలని చెప్పారు. మెడకు, నడుముకు ,మోకాళ్ళకు సంబంధించిన వ్యాయామాలు చేసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి అన్నారు. శారీరక శ్రమ, సమతుల్యమైన ఆహారం తీసుకుంటుంటే 75 నుంచి 80 శాతం ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉండదు అన్నారు. మోకాళ్ల అరుగుదల వయసు రీత్యా వస్తుందని, కీళ్లవాతం, మోకాలికి గాయాల వల్ల రక్తంలో యూరిక్ ఆసిడ్ ఉండడం వల్ల మోకాళ్ల నొప్పులు వస్తాయని చెప్పారు..మోకాలికి ఏ దెబ్బ తగలకుండా అకస్మాత్తుగా వాపు రావడం, నొప్పి కలగడం యూరిక్ యాసిడ్ అధికంగా ఉండడం వల్ల వచ్చే లక్షణాలుగా ఆయన తెలిపారు. ఈ వ్యాధి మగవారిలో 90 శాతం అధికంగా వస్తుందని చెప్పారు. 60 ఏళ్లు దాటిన తర్వాత మోకాళ్ల నొప్పి వచ్చేందుకు అవకాశం ఉందని చెప్పారు. ప్రధానంగా శారీరక శ్రమ లేకపోవడం, ఉబకాయం ఇందుకు కారణాలన్నారు. బాడీ మాస్ ఇండెక్స్ ద్వారా అధిక బరువు ఉబకాయం కచ్చితమైన బరువు అన్నది నిర్ధారిస్తారని పేర్కొన్నారు. 60-65 మధ్య వయస్కులు 5.6 అడుగుల ఎత్తు ఉంటే 58-70 కిలోల బరువు ఉండాలన్నారు. మోకాలు నొప్పి వస్తే తీసుకోవలసిన జాగ్రత్త బరువు తగ్గడం, శారీరక శ్రమ మొదలుపెట్టడం మోకాళ్లకు సంబంధించిన చిన్న చిన్న వ్యాయామాలు చేయడం అన్నారు. పూర్తిగా అరిగిపోయి ఉంటే మోకాళ్లు, కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు ఒక్కటే పరిష్కారం అన్నారు. ఈ మార్పిడి శాస్త్ర చికిత్స 95 శాతం మంచి ఫలితాన్ని ఇస్తుంది అన్నారు. మోకాళ్ళ దీర్ఘకాలిక నొప్పిగాని, మోకాలు పూర్తిగా మడవకపోవడం గాని, నడిచేటప్పుడు సమతుల్యం తప్పడం లాంటివి చిగురు ఎముక ,మెలిస్కస్ ,కృషియేట్ లిగమెంట్ పాడైపోవడం కారణంగా రావచ్చునని ఆయన తెలిపారు. కీళ్లవాతంలో 15 నుండి 20 రకాల కీళ్లకు సంబంధించిన జబ్బులు ఉన్నాయి అన్నారు. సరైన బరువు, వ్యాయామం, ఆకుకూరలు వాడడం, మంచినీటిని ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యకరమన్నారు. క్రమం తప్పని వ్యాయామం, సరైన బరువు మోకాళ్లకు మంచిందని అని డాక్టర్ రమేష్ తెలిపారు.

గర్భధారణ సమయంలో జాగ్రత్తలు ముఖ్యం

ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎస్.నజ్మాబీజాన్

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

గర్భధారణ సమయంలో ఆరోగ్యకరమైన తల్లి, బిడ్డ కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ స్త్రీవ్యాధి నిపుణులు డాక్టర్ ఎస్ నజ్మా బీజాన్ తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ ప్రజాశక్తితో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. గర్భధారణ సమయంలో ఆరోగ్యకరమైన తల్లీ, బిడ్డ కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. మొదటి మూడు నెలలు చాలా ముఖ్యం. కొన్ని పరీక్షల వల్ల మూడవ నెలలో శిశువు పరిస్థితి తెలుస్తుంది. ప్రతినెలా వైద్యుల్ని సంప్రదించాలి. గర్భం దాల్చిన తర్వాత సుఖప్రసవం అయ్యే వరకు కనీసం ఐదు సార్లు స్కాన్ చేయించుకోవాలి. ప్రతి నెలా డాక్టర్‌ను కలవడంతోపాటు రక్త పరీక్ష చేయించుకోవాలి 9 నెలలో ప్రతి వారమూ వైద్యుడిని కలవాలి. గర్భం దాల్చిన మహిళల్లో ఒక్కొక్కరి ఆరోగ్య పరిస్థితి ఒక్కలా ఉంటుంది. కాబోయే అమ్మలు ప్రయాణం చేసే సమయంలో వైద్యుల సలహాలతో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. గర్భధారణ సమ యంలో తేలికపాటి వ్యాయా మం చేయడం తల్లికి, బిడ్డకు శ్రేయస్కరం. రోజూ కొద్దిసేపు నడక మంచిది. బరువులు ఎత్తడం లాంటివి చేయకూడదు. ఎక్కువ శారీరక శ్రమ కలిగిన పనులు చేయకూడదు. పండర సాలు, కొబ్బరి నీరు మంచిది. కాఫీ, గ్రీన్ టీ ,ఎనర్జీ డ్రింక్స్ పానీయాలను తగ్గించాలి. గర్భం దాల్చిన స్త్రీలు సంతోషంగా ఉండాలి. ఆహారం, వ్యాయామం, విశ్రాంతి, వైద్య సంరక్షణ కలిగి ఉండాలి. తల్లీబిడ్డ ఎదుగుదలకు పోషకాలు అవసరం. తాజా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, పాలు, పెరుగు, గుడ్లు, మాంసం తీసుకోవాలి. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. శరీరానికి క్యాల్షి యం బాగా అందడానికి పాలు మంచివి. నీరు బాగా తాగాలి రోజుకు కనీసం పది గ్లాసులు నీరు తాగాలి నీరు శరీరంలోని వ్యర్థాలను టాక్సిన్స్‌ను తొలగిస్తాయి. మలబద్ధకం, మూ త్రాశయం ఇన్ఫెక్షన్‌ను తొలగిస్తాయి. నోటిశుభ్రత పాటించాలి. రక్తహీనత వల్ల నెలలు నిండకముందే ప్రసవమయ్యే ప్రమాదం ఉంది. గర్భధారణ సమయంలో ఒకే భంగిమలో ఎక్కువసేపు ఉండడం మంచిది కాదు. సొంత వైద్యం అసలు వద్దు అని డాక్టర్ నజ్మాబీజాన్ తెలిపారు.

వృద్ధులలో వచ్చే మతిమరుపు జబ్బే అల్జీమర్స్

సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎన్.కవితా ప్రసన్న

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

వృద్ధులలో వచ్చే మతిమరుపు జబ్బుల్లో అల్జీమర్స్ అతి ముఖ్యమైందని జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎన్.కవితా ప్రసన్న అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ ప్రజాశక్తితో మాట్లాడారు. అల్జీమర్స్ గురించి వారి మాటల్లోనే.. అల్జీమర్స్ అంటే మతిమరుపు వ్యాధి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 47.5 మిలియన్ల ప్రజలు మతిమరుపు జబ్బుతో బాధపడుతున్నారు. 60 ఏళుల దాటిన వారిని వారి కుటుంబ సభ్యులను కలవరపెట్టే జబ్బు మతిమరుపు. 70 శాతం మందిలో మతిమరుపు కారణం అల్జీమర్స్. ప్రస్తుతం మన దేశంలో 1. 6 మిలియన్ల మంది బాధపడుతున్నారు. చైనా, అమెరికా వంటి దేశాల తర్వాత మన దేశం ఈ వ్యాధి తీవ్రతలో మూడవ స్థానంలో ఉంది. ఈ వ్యాధి గురించి అవగాహన పెంచుకొని నివారించడం చాలా అవసరం. ఈ వ్యాధి కారణంగా 60 సంవత్సరాలు దాటిన వారిలో మెదడు పనితనం త్వరగా తగ్గిపోతుంది. దీనివల్ల రకరకాల సమస్యలు వస్తాయి. ఈ జబ్బు ముఖ్యమైన లక్షణం షార్ట్ టర్మ్ మెమరీలాస్. అంటే ఆ రోజులో ,10 రోజుల్లో జరిగిన విషయాలు మరిచిపోతారు. కానీ పాత జ్ఞాపకాలు చాలా సంవత్సరాల కిందట జరిగిన విషయాలు బాగా గుర్తుంటాయి. ప్రారంభంలో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, ఎక్కడ ఉన్నారో మరిచిపోవడం, అడిగింది మళ్లీ మళ్లీ అడగడం, దారి తప్పిపోవడం ,ఆహారం తీసుకున్న విషయం మరచిపోయి మళ్లీ తినడం వంటి లక్షణాలు వస్తాయి. వ్యాధి ముదిరేకొద్ది అసాధారణ ప్రవర్తన, లేనిది ఉన్నట్లుగా ఊహించుకోవడం, అనవసర అనుమానాలు, అనవసరంగా కోపగించుకోవడం వంటి లక్షణాలు కూడా వస్తాయి. ఈ వ్యాధి ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వారిలో వస్తుంది. వారసత్వంగా కూడా కొందిరిలో సంక్రమిస్తుంది జబ్బును ప్రారంభ దశలో గుర్తించలేకపోవడం వల్ల చాలామంది ముదిరిన తర్వాత డాక్టరును సంప్రదిస్తారు. పోషకాహారలేమి, బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక జబ్బులు, అధిక మానసిక ఒత్తిడి, మత్తు పదార్థాలు సేవించడం, మెదడుకు సరైన ప్రేరణ లేకపోవడం వంటి వీటివల్ల జబ్బు త్వరగా సంక్రమించే అవకాశం ఉంది. అడిగిన విషయాలు పదేపదే అడగడం, ఆహారం తిన్న మరిచిపోవడం, కుటుంబ సభ్యుల పేర్లు గుర్తు రాకపోవడం, దారులను గుర్తించకపోవడం, వింతగా ప్రవర్తించడం, అనుమానాలు పెరగడం ఈ జబ్బును గుర్తించే సూచనలు. ఈ జబ్బు ముదిరిన తర్వాత పూర్తిగా నయం చేయగలిగే మందులు సరిగా అందుబాటులో లేవు. దీనిని ప్రారంభ దశలో గుర్తించడం ఎంతో అవసరం.బి.పి., షుగర్ వంటి వాటిని అదుపులో ఉంచుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. సరైన పోషక ఆహారం తీసుకోవాలి. మెదడును పదును పెట్టే వ్యాయామాలు పజిల్స్ లాంటివి ప్రాక్టీస్ చేయాలి. మద్యం, మత్తు పదార్థాలు లాంటి వాటికి దూరంగా ఉండాలి. కుటుంబ సభ్యులు పెద్దవారితో సహృదయంతో మెలగాలి. ఈ జబ్బుతో బాధపడుతున్న వారిని సంరక్షించే కుటుంబ సభ్యులు శిక్షణ ఇవ్వావలసి ఉంటుంది ఫోన్ నెంబర్స్ ఉంచడం, కొన్ని విషయాలు పదేపదే గుర్తు చేయడం, మందులు జాగ్రత్తగా ఇవ్వడం నివారణ మార్గాలు. ఈ జబ్బుకు నివారణ లేకపోయినా ముదరకుండా చేయడానికి కొన్ని మందులు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి మానసిక వైద్యుని సంప్రదించి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ కవితా ప్రసన్న అన్నారు.

ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక
నిజ కమ్యూనిజ వేదిక
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య వర్గమ్ములు
నినదించే దిన వార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్య ముచాటే గొంతుక
గణతంత్రము పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాథుల అవినీతిని
హడలగొట్టు అక్షేసిక
చెదరగొట్టు ఝుఝూత్రిక
వస్తున్నది వస్తున్నది
వాస్తవాన్ని తెస్తున్నది
ప్రఖ్యాపన మార్క్సీయము
వ్యాఖ్యానము చేస్తున్నది
నడుం కట్టి తుడుంకొట్టి
నవ మార్గం వేస్తున్నది
సుత్తిపట్టి కొడవలెత్తి
శభరావం చేస్తున్నది
జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాక మెత్తుకుంది

- ఆరుద్ర



డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యవృత్తిలో విశిష్ట సేవలందిస్తూ నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు, శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మా ఆసుపత్రి నందు బిపి, షుగర్, కొలెస్ట్రాల్, ఛాతినొప్పి, ఆయాసము, గుండెదడ, కాళ్ళవాపు, కళ్ళు తిరగడం, దగ్గు, ఎసిడిటి, విషజ్వరాలు వంటి వ్యాధులకు పరీక్షలు, చికిత్సలు కలవు.
సంప్రదించు వేళలు : ఉ॥9 నుండి మ॥ 3 గం॥ల వరకు సా॥5 నుండి రాత్రి 9 గం॥ల వరకు ఆదివారం : సా॥ 5 నుండి రాత్రి 9 వరకు
24/7 Emergency Services
డా॥ ఎమ్.ఎల్.ఎన్.ప్రసాద్ రాజు
MD,(Physician), DC (cardiology), FIDM(Diabetology) FICCM(critical care)
ఎక్స్ రిజిస్ట్రార్, కేర్ హాస్పిటల్, హైదరాబాద్, ఎక్స్ కన్సల్టెంట్, జీనియా హాస్పిటల్, హైదరాబాద్, ఎక్స్ కన్సల్టెంట్, శ్రీ హాస్పిటల్, కడప.
ఆర్ ఆర్ హాస్పిటల్
1/722, ద్వారకానగర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెనుక, రైల్వేస్టేషన్ రోడ్డు, సంధ్య సర్కిల్ దగ్గర, కడప.

సన్నగిల్లుతున్న కుటుంబ వైద్యుల సంస్కృతి

నేటి సమాజంలో కుటుంబ వైద్యుల సంస్కృతి సన్నగిల్లడం ఆందోళన కలిగించే విషయం. మన కుటుంబానికి దగ్గర, మన గురించి సంపూర్ణంగా తెలిసిన, మనకు అందుబాటులో ఉండటమనేది ఎల్లవేళల శ్రేయస్కరం. నేటి ఆధునిక పరిస్థితులలో ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే సూపర్ స్పెషాలిటీ వైద్యుని దగ్గరకు వెళ్తున్నారు. దీని వల్ల ఈ సమస్య ఆ వైద్యుని పరిధి లేకపోయినప్పటికీ కొన్ని పరీక్షలు చేయాల్సి వస్తున్నది. ఆ తర్వాత గాని ఆ సమస్యకు సంబంధించిన వైద్యునికి రెఫర్ చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియలో అనవ సరంగా డబ్బు వ్యయం చేయడం, కాలయాపన కావడం జరుగు తోంది. అదే మన కుటుంబ వైద్యుడు ఉన్నట్లయితే తన పరిధిలో సాధా రణంగా వచ్చే చిన్న చిన్న సమస్యలు చికిత్స చేయడం, తన పరిధి దాటిన సమస్య అయితే వెంటనే దానికి సంబంధించిన స్పెషలిస్టుకు రెఫర్ చేసి మనకు మంచి జరిగేటట్లు చేయడం జరుగు తోంది. అధిక వ్యయంతో ప్రాచీన వైద్యసేవలున్న నేటి పరిస్థితులలో వైద్యులను నిందించడం రాకుండా ప్రజల్లో ఈ విషయంలో అవగాహన పెంచు కోవాలి. రోగాలు వచ్చినపుడు కాకుండా ముందే అన్ని విషయాల పట్ల అన్ని వయసుల వారు అవగాహన తప్పని సరిగా పెంచుకోవాలి. దీర్ఘకాలికంగా మనల్ని కృంగదీసే అనేక దీర్ఘకాలిక రుగ్మ తలు రావడానికి ప్రధాన కారణాలు మానసిక ఒత్తిడులు, వాతావరణ కాలుష్యం, దుర్వ్యసనాలు. వీటిలో వ్యసనాలకు బానిసలు కావడం, వాటి నుంచి బయటపడటం ప్రజల పరిధిలోనివి. అయి నప్పటికీ, ప్రభుత్వాలు కూడా పొగాకు, మధ్యపానంను నిషే ధించడం చాలా అవసరం. వీటిని కేవలం ఆదాయ వనరులుగా మాత్రమే ప్రభుత్వాలు చూస్తున్నాయి. కాని వాస్తవంగా గణాంకాలను చూస్తే పొగాకు, మద్యం ఉత్పత్తులు, అమ్మకాల వల్ల ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం కన్నా అనేక రెట్లు ఎక్కు వగా పొగాకు, మద్యపానం వల్ల వ్యాధులకు గురవుతున్న ప్రజల వైద్యానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదే ఎక్కువగా ఉంది. ఆవేశాలను, అసూయలను దూరం చేసుకోవడం ఇతరులతో పోల్చుకొనకుండా సంతృప్తికరమైన జీవనం కొనసాగించడం వల్ల మానసిక ఒత్తిడులను తగ్గించుకోవచ్చు.

అనేక వేల సంవత్సరాల కిందట స్వతహాగా దర్శించి అను భూతి చెంది అనేక యోగ ప్రక్రియలను మన రుషులు, యోగులు మానవాళికి అందించారు. ఈ ప్రక్రియలు నేటి ఆధునిక జీవితంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ పరిష్కారాన్ని చూపిస్తున్నారు. మన యోగులు చెప్పిన విషయాన్నీ నిజాలేననీ, నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అనేక శాస్త్రీయ పరిశోధనల వల్ల తెలుస్తున్నది. యోగాలో భాగమైన ప్రాణాయామం సాధాన చేయడం వల్ల పారాసింపొథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితం చెంది, స్ట్రెస్ హార్మోనుల స్థాయి తగ్గి క్రమంగా అన్ని రకాల వల్ల ఒత్తిడులు తగ్గిపోయి రోగాలు నయమయ్యే పరిస్థితులు ఉన్నాయి. యోగాసనాలు, సూర్యనమస్కారాలు వల్ల ప్రపంచంలో ఏ శారీరక వ్యాయామాలకన్నా తక్కువ సమయంలో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా శరీరానికి వ్యాయామం జరగడమే కాకుండా, మానసికంగా భావోద్వేగాలపరంగా అనేక సానుకూల మార్పులు జరుగుతాయి.

ఆరోగ్యం విషయంలో రాబోయే కాలంలో మరింతగా ఎక్కువ సమస్యలకు గురయ్యే పరిస్థితులు కనపడుతున్నాయనీ, వీటి బారిన పడకుండా ఉండాలంటే బాల్యంలోనే బలమైన పునాదులు పడాలి. ఆహార నియమాలతో పాటు యోగా, ప్రాణాయామాలు జీవితంలో ఒక ప్రధాన భాగమైతే శరీరం వ్యాధిగ్రస్తం కాకుండా నిండు నూరేళ్లు చల్లగా ఉంచవచ్చు.

- డాక్టర్ కె.కల్పన, వైద్యులు, ప్రముఖ యోగా థెరపిస్టు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
శ్రీచక్ర హాస్పిటల్
ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ప్రక్కన, తిరుపతి రోడ్డు, పీలేరు - 517214
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ నిత్యం ప్రజాసేవకు అంకితమై అందరి మన్ననలు పొందుతున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు, శ్రేయోభిలాషులకు అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

పీలేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త
ఇప్పుడు మన శ్రీ చక్ర హాస్పిటల్‌లో జనరల్ మెడిసిన్ వైద్యులు, చర్మవ్యాధుల నిపుణులు, ల్యాపరోస్కోపిక్ సర్జన్ అందుబాటులో ఉన్నారు.
డాక్టర్ కె.చైతన్యరెడ్డి
MBBS., MD., DVL
చర్మవ్యాధి నిపుణులు, అన్ని రకాల చర్మవ్యాధులకు చికిత్స చేయబడును. వృద్ధాప్య సమస్యలకు, జెన్యుపరమైన సమస్యలకు ప్రత్యేక చికిత్స
డాక్టర్ ఎ.శ్వేతారాణి
MBBS., MD.,(General Medicine) Gold Medalist
షుగరు, బిపి మరియు అన్నిరకాల విషజ్వరాలకు పీలేరులో నెం.1 హాస్పిటల్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ... నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
యం.వి.కుమార్
పి.ఎం.పి.
నాగశివ మెడికల్స్&ఫ్యాన్సీ, నాయక్‌వీధి, వాల్మీకిపురం.
కె.శకుంతల
పి.ఎం.పి.
శకుంతల క్లినిక్, పివిపి ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర, వాల్మీకిపురం.
జె.జయరాం
పి.ఎం.పి.
నవీన్ క్లినిక్ గాంధీ బస్టాండ్ దగ్గర, వాల్మీకిపురం.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు పట్టణ ప్రజలందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మల్లి హాస్పిటల్

*మా మల్లి హాస్పిటల్‌లో శ్రీ నాగన్న (రిటైర్డ్ హెచ్.డబ్ల్యు.ఓ)
*లక్ష్మీదేవి, పద్మావతి మెమోరియల్ హాస్పిటల్‌లో పిల్లలకు, పెద్దలకు కామన్‌గా వచ్చే జలుబు, దగ్గు, జ్వరం, డెంగ్యూ, మలేరియా మొదలగు వ్యాధులకు చూడబడును.
*అన్ని వ్యాధులకు 24 గం॥లు చూడబడును. గుండెకు ప్రత్యేక పరికరాలు కలవు. *ల్యాబ్ సౌకర్యం కలదు.
*కిడ్నీ వ్యాధులకు ప్రత్యేకంగా చూడబడును.
*తేలు, పాము కాటుకు, కామెర్లకు మందు ఇవ్వబడును.
ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నాము.
డాక్టర్‌ను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9550800609, 7702868507.
Dr.K.V.S. Mallikarjuan Swamy
B.H.M.S. Adv.P.G.D-EMC (Osmania)
Reg.No.6651
Ex.Medical Officer in Bollineni Super Speciality Hospital, Nellore.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యవృత్తిలో విశిష్ట సేవలందిస్తూ నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుచున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు, శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు

FACILITIES
❖24 Hrs. Pediatric/ New Born Emergency Services
❖Tertiary Care Centre for New Born & Children
❖Pediatric Intensive Care Unit
❖Bed Side ECHO & USG
❖Newborn Screening
24/7 Emergency Services
డా॥ కె. సద్దామ్ హుసేన్
MD (Paediatrics), DM (Neonatology)
New Born & Children's Specialist
KSH NEWBORN & CHILDREN'S HOSPITAL
#45/377-5,Balaji Nagar, Opposite to Rural Sub Registrar Office, Near ITI Circle, KADAPA-516 003.
Cell: 08562 313382, 7780361112, 8309998275

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందిస్తూ నిత్యం ప్రజాసేవకు అంకితమై అందరి మన్ననలను పొందుతున్న డాక్టర్ మిత్రులకు, ప్రజలకు, శ్రేయోభిలాషులకు అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమాని
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమలాపురం మండలం

కేన్సర్ రోగులు ఆస్పత్రికి రావడమే అత్యంత కీలకం

రోగులు ఆస్పత్రికి ఏ దశలో వస్తున్నారన్నదే కేన్సర్ చికిత్సలో అత్యంత కీలకమని విజయవాడ మణిపాల్ ఆస్పత్రి అంకాలజీ సర్జన్, రోబటిక్ సర్జరీ నిపుణులు డాకర్టర్ వి. ధర్మేంద్ర కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కేన్సర్ వ్యాధికి సంబంధించిన వివిధ అంశాలను ఆయన వివరించారు. 'ఏ మాత్రం అనుమానం వచ్చినా ఆస్పత్రికి వచ్చి అవసరమైన అన్ని పరీక్షలు చేయించుకోవాలి. మొదటి దశలోనే ఆస్పత్రికి వస్తే 80 నుండి 90శాతం వరకు కేన్సర్ నయం అయ్యే అవకాశం ఉంది. రెండవ దశలో వస్తే 70 నుండి 80శాతం వరకే నయం అయ్యే అవకాశం ఉంది. 3 వ దశలో ఇది 40నుండి 50 శాతానికి తగ్గుతుంది. అదే నాల్గవ దశకు వ్యాధి చేరుకుంటే కొద్దిమందికి మాత్రమే వ్యాధి నయమయ్యే అవకాశం ఉంటుంది' అని ఆయన చెప్పారు. 'దీనిని బట్టే రోగి సకాలంలో ఆస్పత్రికి రావడం అనేది ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవచ్చు' అని డాక్టర్ ధర్మేంద్ర కుమార్ అన్నారు. ఇంటర్వ్యూ పూర్తి వివరాలు

కేన్సర్ అంటే ఏమిటి?

కేన్సర్ అనేది శరీరంలోని కణాలు నియంత్రణ కోల్పోయి, వేగంగా పెరిగి, అవాంఛనీయంగా శరీర అవయవాలను ఆక్రమించి, వాటి పనితీరును దెబ్బతీసే తీవ్రమైన వ్యాధి. సాధారణంగా శరీర కణాలు పుట్టి, పనిచేసి, మరణిస్తాయి. కానీ కొన్ని కణాలు అలా చనిపోకుండా, నియంత్రణ తప్పి, వేగంగా పెరుగుతూ కేన్సర్ కణితిగా మారతాయి. ఇవి పుట్టిన చోట మాత్రమే కాకుండా, రక్తం ద్వారా లేదా లింఫ్ వ్యవస్థ ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, అక్కడ కూడా ప్రభావం చూపుతాయి.

కేన్సర్ వచ్చే కారణాలు ఏమిటి?

కేన్సర్ రావడానికి ఒక కారణం అంటూ లేదు. కుటుంబంలో అప్పటికే కేన్సర్ ఉంటే, జన్యుపరమైన కారణాల వల్ల వచ్చే అవకాశం ఉంది. ఆహారం, జీవనశైలి అలవాట్లు, (పొగత్రాగడం, మద్యపానం,) ప్రమాదకర రసాయనాలు, అధిక రేడియేషన్ వచ్చే ప్రాంతాల్లో ఉండటం, కొన్ని రకాల వైరస్‌లు (హెచ్‌పివి హెపటైటిస్ బి, సి), కొన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాయామ లోపం వంటివి కూడా కేన్సర్‌కు కారణం కావచ్చు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే నివారించే అవకాశమూ ఉంది.

మనదేశంలో ఎక్కువగా కనిపించే కేన్సర్లు ఏవి?

ఉత్తర భారతదేశంతో పోలిస్తే దక్షిణ భారతంలో కడుపు, పేగు, అన్నవాహిక కేన్సర్లు అధికంగా కనపడతాయి. ఇక్కడి ప్రజలు పులుపు, కారం, మసాల వంటలతో పాటు ఊరగాయ పచ్చళ్లు ఎక్కువగా తినడం దీనికి కారణం. జీవనశైలి కూడా కొంత కారణం, అలాగే పురుషులలో ఎక్కువగా ఊపిరితిత్తులు, నోటి, ప్రోస్టేట్ క్యాన్సర్లు కనిపిస్తున్నాయి. స్త్రీలలో రొమ్ము కేన్సర్ అత్యధికంగా ఉంటోంది. దాని తర్వాత గర్భాశయ, అండాశయ కేన్సర్లు ఉన్నాయి.

కేన్సర్‌ను ఎలా గుర్తించాలి?

ప్రతి కేన్సర్‌కు వేర్వేరు లక్షణాలు ఉంటాయి. మెదడు కేన్సర్‌కు తరచూ తలనొప్పి, ఫిట్స్, జ్ఞాపకశక్తి కోల్పోవడం కనిపిస్తాయి. నోటి కేన్సర్‌కు నోటి పుండ్లు, రక్తస్రావం, మెడలో గడ్డలు, దంతాల మధ్య వాపు వస్తుంది. రొమ్ము కేన్సర్‌లో గడ్డలు, చనుమొన దగ్గర రక్తస్రావం, రొమ్ము ఆకారంలో మార్పు కనిపిస్తుంది. ఊపిరితిత్తుల కేన్సర్‌లో దగ్గు, ఛాతీ నొప్పి, శ్వాసకష్టాలు ఉంటాయి. కాలేయ కేన్సర్‌లో జాండీస్, ఆకలిలేకపోవడం, వాంతులు, పొట్ట ఉబ్బిపోవడం కనిపిస్తుంది. ఎముక కేన్సర్ ఎముకల్లో వాపు, నొప్పి లక్షణాలు ఉంటాయి. బ్లడ్ క్యాన్సర్‌కు చేతుల మీద మచ్చలు, గడ్డలు, వాపులు, రక్తం పోవడం, చిగుళ్ల నుండి రక్తప్రావం తదితర లక్షణాలు కనిపిస్తాయి. పేగు క్యాన్సర్‌కు మలం నుండి రక్తం పడటం, మల విసర్జన సమయంలో నొప్పి ఎక్కువగా ఉండటం,కడుపునొప్పి, ఉబ్బసం వంటివి కనపడతాయి.గర్భాశయ ముఖ ద్వార కేన్సర్‌లో రక్తస్రావం (కలయిక తరువాత, రుతుస్రావాల మధ్య) వైట్ డిశ్చార్జ్ ఉంటుంది. ఈ లక్షణాలు కనిపించగానే కేన్సర్ ఉన్నట్లు కాదు. కానీ, ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవడం అన్ని విధాలా మేలు.

కేన్సర్ నిర్ధారణకు ఏమి చేస్తారు?

బ్లడ్ కేన్సర్‌కు రక్తపరీక్షలు, బోన్‌మారో టెస్ట్ చేస్తారు. వీటివల్ల అసాధారణంగా ఉండే బ్లడ్ కౌంట్‌లు తెలుస్తాయి. ఇతర సాలిడ్ కేన్సర్లకు ఎక్స్-రే, అల్ట్రాసౌండ్, సిటీ స్కాన్, పెట్ స్కాన్ తీయాల్సిఉంటుంది. అనుమానాస్పద

అంకాలజీ సర్జన్ డాక్టర్ వి.ధర్మేంద్ర కుమార్

గడ్డకు సూది పరీక్ష (FNAC) చేస్తారు. అవసరమైతే బయాప్సీ ద్వారా కణితిని ల్యాబ్‌కు పంపిస్తారు. ఆ తర్వాత కేన్సర్ దశను (స్టేజింగ్)పెట్ లేదా సిటీ స్కాన్ ద్వారా గుర్తిస్తారు. దీంతో రోగ నిర్ధారణ పూర్తవుతుంది. ఆ తరువాతది అత్యంత కీలకమైన ఘట్టం! అది చికిత్స ప్రణాళికను రూపొందించడం. దీనికోసం 'ట్యూమర్ బోర్డు' సమావేశం అవుతుంది. ఈ బోర్డులో ఆంకాలజీ సర్జన్, మెడికల్ ఆంకాలజిస్టు, రేడియేషన్ ఆంకాలజిస్టు, పాథాలజిస్టు, రేడియాలజిస్టు ఇలా వివిధ విభాగాలకు చెందిన నిపుణులు ఉంటారు. సమావేశంలో రోగి ఆరోగ్యం, కేన్సర్ దశ వీటన్నింటిని పరిశీలించి, చికిత్సకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తాం. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిందేమిటంటే చికిత్స ఒక్కో రోగికి ఒక్కో రకంగా ఉంటుంది. అందరికీ ఒకే రకంగా ఉండదు. కేన్సర్‌కు చికిత్స అందించే పెద్ద ఆస్పత్రులలో సాధారణంగా ఈ తరహా ఏర్పాటు ఉంటుంది.



కేన్సర్ చికిత్సా విధానాలు వివరించండి ?

కేన్సర్ చికిత్స మూడు ప్రధాన విభాగాలుగా ఉంటుంది. శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించడం, మందుల ద్వారా కేన్సర్ కణాలను చంపడం, రేడియేషన్ థెరపీ ద్వారా కేన్సర్ కణాలను నాశనం చేయడం వంటివి. కేన్సర్ స్థితిని బట్టి కొందరికి ఈ మూడు చేయవలసి రావచ్చు. మరికొందరికి ఆ అవసరం రాకపోవచ్చు. వీటితో పాటు ఇమ్యూనోథెరపీ, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వంటివి కూడా అందుబాటులోకి వచ్చాయి. సర్జరీలలో కూడా రోబోటిక్ సర్జరీ, మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ (తక్కువ కోత) ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ వంటి ఆధునిక పద్ధతులు ఉన్నాయి. దశ, రోగి ఆరోగ్య పరిస్థితి, క్యాన్సర్ రకం బట్టి చికిత్స మారుతుంది. కొన్ని రకాల కేన్సర్లు సర్జరీ అవసరం కూడా ఉండకపోవచ్చు. రెక్టల్ కేన్సర్ల (మల ద్వార) కొన్ని రకాలకు ఇమ్యునోథెరపి ద్వారా పూర్తిగా నయం అయ్యే అవకాశం ఉంది. వీరికి మాలిక్యులర్ టెస్ట్ చేస్తాం. దీనికి పాజిటివ్‌గా వస్తే ఇమ్యునో థెరపి ద్వారా వైద్యం చేయించుకోవచ్చు. ప్రస్తుతం మాలిక్యులర్ బేస్డ్ ట్రీట్‌మెంట్ కీలకంగా మారుతోంది.

కేన్సర్ వచ్చిన భాగాన్ని పూర్తిగా తొలగించాల్సిదేనా?

కాదు. ఆర్గాన్ ప్రిజర్వేషన్ సర్జరీ ఇదే. రొమ్ము కేన్సర్ వస్తే గతంలో దానిని పూర్తిగా తొలగించడమే మార్గమని భావించేవారు. ఇప్పుడు రొమ్మును తొలగించాల్సిన అవసరం లేదు. కేన్సర్ గడ్డను మాత్రమే ఇప్పుడు తొలగిస్తున్నాం. మిగిలిన రొమ్మును సర్జరీకి ముందు ఉన్న ఆకారంలోకి తీసుకువచ్చి, కాస్మటిక్ రిజల్ట్ తీసుకువచ్చి వైద్యం చేస్తున్నాం. అదే విధంగా ఊపిరితిత్తులకు కేన్సర్ వస్తే గతంలో ఎక్కువ భాగాన్ని తొలగించేవారు. ఇప్పుడు కేన్సర్ సోకిన భాగాన్ని మాత్రమే తీసివేస్తున్నాం. రెక్టల్ క్యాన్సర్లలో కూడా గతంలో పూర్తిగా పేగును తొలగించే వారు. ఇప్పుడు ఆ పరిస్థితిమారింది. పెద్దపేగు (కొలాన్) క్యాన్సర్‌లో గతంలో మలాన్ని తీసుకువచ్చే భాగాలను బయటకు పెట్టేవారు. దీంతో చాలా మంది ఆ సర్జరీ చేసుకోవడానికి సిద్ధపడేవారు కారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. రోబోటిక్ సర్జరీ, స్టాపులర్ సర్జరీ వంటి ఆధునిక పద్ధతులు అందుబాటులోకి రావడంతో 95శాతం కేసులలో అటువంటి అవసరం రావడం లేదు.

రోబోటిక్ సర్జరీ ప్రత్యేకత ఏమిటి?

గతంలో పొట్ట పేగుకు కేన్సర్ వస్తే ఆ ప్రాంతం మొత్తాన్ని తెరిచి, సర్జరీ చేయాల్సివచ్చేది. ఇది రోగికి విపరీతమైన శ్రమ ఇవ్వడంతో పాటు, అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్‌కు దారి తీసేది. ఇప్పుడు కీ హోల్ సర్జరీ, రోబోటిక్ సర్జరీల వంటివి అందుబాటలోకి వచ్చాయి. రోబోటిక్ సర్జరీ అంటే అంతా రోబోలు చేస్తాయన్న అభిప్రాయం ఉంది. కానీ, అది సరికాదు. రోబోల సహాయంతో సర్జన్ చేసే శస్త్ర చికిత్స ఇది. చిన్న రంధ్రాల ద్వారా రోబోటిక్ చేతుల సాయంతో శస్త్రచికిత్స చేస్తారు. దీనిలో 3డి విజన్ ఉంటుంది. చిన్న చిన్న నరాలను కూడా పూర్తిగా చూడగలం. అందువల్ల సర్జరీలో అత్యంత ఖచ్చితత్వం వస్తుంది. తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరితంగా కోలుకోవడం, ఆసుపత్రి జీవితం తక్కువగా ఉండటం దీని ప్రత్యేకత. ముఖ్యంగా పేగు, గర్భాశయ, రొమ్ము, ప్రోస్టేట్ కేన్సర్‌లలో దీన్ని ఎక్కువగా వాడుతున్నారు.

కేన్సర్ చికిత్సలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) పాత్ర ఏమిటి?

కేన్సర్ చికిత్సలో ఎఐ సానుకూల పాత్ర పోషిస్తోంది. రోగ నిర్ధారణలో దీని పాత్ర కీలకంగా మారుతోంది. సిటీ, ఎంఆర్ఐ, పెట్ స్కాన్‌లను ఎఐతో విశ్లేషించగలుగుతున్నాం. ఫలితంగా చాలాచిన్న అంశాలను కూడా గుర్తిస్తున్నాం.

4వ దశ కేన్సర్‌కు ఇప్పటికీ చికిత్సలేదా?

కేన్సర్ 4వ దశలోనూ ప్రస్తుతం ఆధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. HIPEC సర్జరీ ద్వారా కడుపు, అండాశయ కేన్సర్లకు ప్రత్యేకంగా చికిత్స చేస్తున్నారు. టార్గెట్ థెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి వైద్య విధానాలతో కొంతమంది జీవితకాలాన్ని పెంచుకోవచ్చు

కేన్సర్లకు వ్యాక్సిన్లు ఏవైనా ఉన్నాయా?

మహిళలో సర్వైకల్ (గర్భసంచి ముఖద్వార) కేన్సర్ ఎక్కువగా ఉంటోంది. దీనికి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ప్రధాన కారణం. ఈ వైరస్‌వల్ల గర్భసంచి ముఖద్వార కేన్సర్ వస్తోంది. గత ఐదారు సంవత్సరాలుగా దీని నివారణకోసం వ్యాక్సిన్‌లు తయారు చేస్తున్నారు. ప్రస్తుతం 9 స్ట్రెయిన్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. ఇది చేయించుకోవడం వల్ల గర్భసంచి ముఖ ద్వారా కేన్సర్ నుండి రక్షణ లభిస్తుంది. అయితే, 9 సంవత్సరాల నుండి పెళ్లి చేసుకునే వయసు 21 ఏళ్లలోపు (మొదటి లైంగిక కలయికకు ముందు) గానే ఈ వ్యాక్సిన్‌ను చేయించుకోవాలి. అలా తీసుకుంటే 95 శాతం రక్షణ లభిస్తుంది. అలాగే కాలేయ కేన్సర్ నివారణకు హెపటైటిస్-బి వ్యాక్సిన్ ఉంది. ఈ రెండు వ్యాక్సిన్లను ముందస్తుగా వేయించుకోవడం ద్వారా ఆ భాగాలకు వచ్చే కేన్సర్‌ను నివారించవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా ఈ వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుతున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో క్యాన్సర్ చికిత్సలు ఎలా ఉన్నాయి?

ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు ఉంటున్నాయి. కేన్సర్ నివారణకు శిక్షణ పొందిన పలువురు నిపుణులు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందిస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో NATCO కేన్సర్ సెంటర్ ఉంది. అక్కడ ఆధునిక రేడియేషన్ యంత్రాలు, సిటి, పెట్ స్కాన్ సౌకర్యాలు ఉన్నాయి. ట్రైన్డ్ సర్జన్లు, మెడికల్ అంకాలజిస్టులు ఉన్నారు. ఒకప్పుడు కేన్సర్ చికిత్స కోసం మెట్రో నగరాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు జిల్లా కేంద్రాల్లోని అస్పత్రుల్లో కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

కేన్సర్‌కు చికిత్స అంటే ఖర్చుతో కూడుకున్నది కదా! ..?

ఆర్థిక సహకారం కోరుకునే వారికి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా సహకారం అందిస్తోంది. అలాగే ఇహెచ్‌ఎస్‌ను కూడా వినియోగించుకోవచ్చు. ఫండ్ రైజింగ్ చేయడం ద్వారా కొందరికి సహాయం అందుతోంది. అలాగే మా ఆస్పత్రిలో డాక్టర్లం కలిసి 'చేయూత' అనే ట్రస్ట్ ఏర్పాటు చేశాం. బ్లడ్ కేన్సర్లు నయం చేయగల స్థితిలో ఉండి, ఆర్థికంగా స్తోమత లేని వారికి ఆ ట్రస్ట్ ద్వారా వైద్యం చేస్తున్నాం. ఉదాహరణకు లుకేమియాతో బాధపడే చిన్నారులకు ఇలా వ్యైదం అందిస్తున్నాం. చిన్న పిల్లలకు మన ప్రాంతంలోనే కనిపించే ఎపిఎంఎల్ అనే కేన్సర్‌కు ఉచితంగా చికిత్స చేస్తున్నాం.

కేన్సర్ రాకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

పొగత్రాగడం, మద్యపానం మానేయాలి. అధిక కొవ్వు, ప్రాసెస్డ్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ తగ్గించి, తాజా పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. 40 ఏళ్ల తర్వాత రొమ్ము, సర్వికల్ కేనర్ల నిర్ధారణ కోసం పాప్ స్మియర్ టెస్ట్ చేయించుకోవాలి. 50 సంవత్సరాల పురుషులు ప్రోస్టేట్, పేగు, నోటి క్యాన్సర్ల కోసం స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఇన్ఫెక్షన్ల నివారణకు వ్యాక్సిన్లు వేయించుకోవాలి.

భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్స ఏ దిశగా ఉంటుంది?

భవిష్యత్తులో మాలిక్యులర్, జెనొమిక్ మెడిసిన్ ఆధారంగా వ్యక్తిగత వైద్యం అందుబాటులోకి రానుంది. ఎఐ ఆధారిత వైద్య విధానం ద్వారా క్యాన్సర్‌ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఇమ్యూనోథెరపీ విస్తతంగా అందుబాటులోకి రానుంది. సర్వికల్ కన్సర్ మాదిరిగా ఇతర కేన్సర్లకు కూడా వ్యాక్సిన్లు అభివద్ధి చేసే అవకాశం ఉంది.

చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని సంప్రదిస్తు ఉండాలా?

ఇది చాలా ముఖ్యం. కేన్సర్ చికిత్స పూర్తయిన తరువాత కూడా రోగి వైద్యుడ్ని కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. చికిత్స పూర్తయిన మొదటి సంవత్సంర ప్రతి మూడు నెలలకోసారి, రెండు, మూడు సంవత్సరాలు ప్రతి నాలుగు నెలలకోసారి. నాలుగు-ఐదు సంవత్సరాల్లో ప్రతి ఆరు నెలలకోసారి వైద్యుడిని రోగి కలవాల్సిఉంటుంది.

కేన్సర్ నయమైన తరువాత రోగి ఎటువంటి జీవితాన్ని గడపవచ్చు?

కుటుంబ జీవితాన్ని, సాంఘీక జీవితాన్ని మాములుగా గడపవచ్చు. అన్ని రకాల పనులు చేయవచ్చు. పొగాకు నమలడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటంతో కొన్ని రకాల ఆహార నియమాలు పాటించడం మంచింది. అదే విధంగా క్యాన్సర్ వ్యాధిపైన ప్రజల్లో చైతన్యం పెంచడానికి కృషి చేయాలి. రోగులకు స్ఫూర్తిదాయకంగా వ్యవహరిస్తే బాగుంటుంది.

మెరుగైన సేవలకు చిరునామాగా నిలుపుతాం

- త్వరలో మరిన్ని ఆధునిక పరికరాలు ఏర్పాటు
- జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సి.సునీల్‌కుమార్‌రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని మెరుగైన సేవలకు చిరునామాగా నిలుపుతాం. త్వరలో మరిన్ని ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అరుదైన వైద్యసేవలకు నిలయంగా మారుస్తాం. దీంతోపాటు వైద్య ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన సమర్థ విధానాలను అమలు చేయడంపై దృష్టి సారిస్తాం. 2024 డిసెంబర్‌లో సూపర్‌స్పెషాలిటీ విభాగం అందు బాటులోకి వచ్చినప్పటి నుంచి అంచెలంచెలుగా ఆధునిక చికిత్సలు అందించుకుంటూ వస్తున్నాం. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో రోగులకు మెరుగైన చికిత్సల విషయంలో రాష్ట్రప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలను పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొంటున్న జిజిహెచ్ సూపర్ స్పెషాలిటీ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్, సి.సునీల్‌కుమార్‌రెడ్డి తో ముఖాముఖి...

సూపర్ సేవలను వివరించండి?

సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి విభాగంలో క్లిష్టమైన శస్త్రచికిత్సలకు చిరునామాగా మారింది. మెడికల్ కేటగిరీలో కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, ఎండోక్రైనాలజీ విభాగాలలో ఔట్‌పేషంట్, ఇన్‌పేషంట్ సేవలు అందిస్తున్నాం. వీటితోపాటు కార్డియాలజీలో క్యాత్‌ల్యాబ్, యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ, న్యూరాలజీలో ఇఇజి, గ్యాస్ట్రోలో ఎండోస్కోపీ, నెఫ్రాలజీలో డయాల సిస్, ఎండోక్రైనాలజీ విభాగంలో థైరాయిడ్, షుగర్ వ్యాధులకు వైద్య సేవలను అందిస్తున్నాం.

ఒపి, ఐపి వివరాలు తెలపండి?

రోజూ 250 ఒపి, 45 మంది ఐపి రోగులకు చికిత్స అందిస్తున్నాం. సూపర్‌సేవల పట్ల అవగాహన క్రమేణా పెరుగుతున్న నేపథ్యంలో రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈలెక్కన ఆనతి కాలంలోనే స్పెషలిస్టు సేవలు మరింతగా పెరిగే అవకాశం ఉంది.

సర్జికల్ వైద్యసేవల గురించి చెప్పండి?

సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో నియోనేటల్ అండ్ పీడియాట్రిక్ సర్జరీ, ప్లాస్టిక్‌సర్జరీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, న్యూరోసర్జరీ, కార్డో థొరాసిక్ సర్జరీ, అనస్థీషియా విభాగాలున్నాయి. ఇందులో కార్డో థొరాకిసక్ సర్జరీ వైద్య నిపుణులు కొరతను అధిగమించాల్సి ఉంది.

ఆధునిక పరికరాల ఏర్పాటు గురించి చెప్పండి?

సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో రూ.10.30 కోట్లతో ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేయడమైంది. ఇటీవల రూ.2.28 కోట్ల విలువ కలిగిన 3డి అడ్వాన్స్‌డ్ లాప్రోస్కోపిక్ మిషనరీని సైతం ఏర్పాటు చేయడమైంది. దీంతోపాటు డయాగ్నోస్టిక్ విభాగంలో 5 పార్ట్ సెల్, కౌంటర్ ద్వారా సిబిపి టెక్ట్స్, సెమీఆటోనలైజర్, బయో కెమిస్ట్రీ ఇన్‌వెస్టిగేషన్ పరికరాలను ఏర్పాటు చేయడమైంది. వీటితో పాటు మరో రూ.48 కోట్లు విలువ చేసే ల్యాప్రోస్కోపిక్ పరికరం ఏర్పాటు చేయాలని కోరుతూ సంబంధిత ప్రతిపాదనలు చేయడమైంది.

నర్సింగ్‌సేవల కొరతపై మీరేమంటారు?

నర్సింగ్ సేవల కొరత ఉన్న మాట వాస్తవమే. హెడ్ నర్సులు 20 మంది ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ఉన్నారు. మరో 15 మంది రీసెంట్ రిక్రూట్‌మెంట్‌లో రావాల్సి ఉంది. 140 స్టాఫ్‌నర్స్, గ్రేడ్-1, గ్రేడ్-2 ఫార్మసిస్ట్‌లు, 02 రేడియోగ్రఫీ నిపుణుల అవసరం ఉంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ పర్యవేక్షణలో 69 పోస్టులు రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. వీరంద రూ అందుబాటులోకి వస్తే నర్సింగ్‌సేవల లభ్యత గణనీయంగా పెరు గుతుంది.

మెరుగైన సేవల పరిస్థితి ఏమిటి?

సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ఒపిడి, ఐపి, ఐవిఆర్ఎస్ సేవలను మానిటరింగ్ చేస్తాం. వీటితోపాటు మందుల లభ్యత, శానిటేషన్, లంచం వసూలు వంటి అంశాలపై రోగులతో ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరుగుతోంది. ఇటీవలే బదిలీపై వచ్చిన సిఎస్ఆర్ఎంతో కలిసి ర్యాండమ్‌గా పరిశీలనలు చేయడం జరుగుతోంది.

పారదర్శకతే ప్రధానం

- ప్రభుత్వ నిబంధనల ప్రకారమే బదిలీలు
- ఫేక్ సర్టిఫికెట్ దారులకు షోకాజ్ నోటీసులు
- వైద్య ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ బి.రామగిడ్డయ్య

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

నర్సింగ్ బదిలీలు, ఉద్యోగోన్నతులు, రిక్రూట్‌మెంట్ అంశాల్లో పారదర్శకతకు పెద్దపీట వేశాం. ఇటీవలి బదిలీల్లో 1300 మంది పారా మెడికల్ ఉద్యోగుల బదిలీల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేదు. రీజియన్ పరిధిలో వైద్య సేవల్లో మెరుగుదలకు కృషి చేస్తున్నాం. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యసేవలతో ముందుకెళ్లే విధంగా నియామకాలు చేపడుతున్నాం. భవిష్యత్ రిక్రూట మెంట్‌ల్లో దరఖాస్తుదారుల సర్టిఫికెట్లను యూనివర్శిటీ ఉన్నతాధికారుల పరిశీలన అనంతరం పారదర్శకంగా నియామకాలు చేపడతామని పేర్కొంటున్న వైద్యఆరోగ్యశాఖ రీజినల్ డైరెక్టర్ బి.రామగిడ్డయ్యతో ముఖాముఖి...

వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల వివరాలు తెలపండి?

జోన్-4 పరిధిలో కడప, అన్నమయ్య, అనంతపురం, సత్య సాయి, కర్నూలు, నంద్యాల, తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో 3, 833 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో ఎంపిహెచ్‌ఇఒ, ఎంపి హెచ్ఎస్, హెచ్ఇసి, ఎంఎల్‌హెచ్‌పి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, తాజాగా ఫార్మసిస్టులను కూడా కలపడంతో విస్తృతి పెరిగింది. వీరందరి సర్వీసులు, రిక్రూట్‌మెంట్లు, బదిలీలు, వైద్య ఆరోగ్యానికి సంబంధిత స్కీముల అమలు తీరును పరిశీలన చేయాల్సి ఉంటుంది.

ఇటీవలి బదిలీల గురించి మాట్లాడండి?

జోన్-4 పరిధిలో 22 కేడర్ల పరిధిలోని 1,300 మంది పారా మెడికల్ ఉద్యోగులను బదిలీ చేయడమైంది. రాష్ట్రప్రభుత్వ నిబంధనల మేరకు స్పౌజ్, అనారోగ్య పరిస్థితులు, యూనియన్ సభ్యులు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని సాధ్యమైన మేరకు పకడ్బందీగా చేపట్టడమైంది.

నకిలీ సర్టిఫికెట్ల నివారణ చర్యలేమిటి?

జోన్-4లో నర్సింగ్ నియామకాల్లో నకిలీ సర్టిఫికెట్ల బెడద నివారణపై సీరియస్‌గా దృష్టి సారించాం. దరఖాస్తుల స్క్రీనింగ్ అనంతరం నిర్వహించనున్న కౌన్సెలింగ్‌లో అర్హత సాధించిన అభ్యర్థి సర్టిఫికెట్లను ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉన్నతాధికారుల సహకారం తీసుకున్నాం. ఇందులో 26 మంది నకిలీ దరఖాస్తుదారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడమైంది. సంబంధిత యూనివర్శిటీ అధికారులు సర్టిఫై చేసిన అనంతరం నియామకాలు చేపడతాం.

దీర్ఘకాలిక రోగుల వైద్యసేవలను వివరించండి?

క్రానిక్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అవకాశం ఉంది. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి జీవితాల్ని అతి కష్టంగా లాగుకొస్తున్న వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగా నియామకాలు చేపడతాం. ప్రతి పిహెచ్‌సి పరిధిలో 172 రకా ల మం దులను అందుబాటులో ఉంచుతాం. గుండె సంబంధిత వ్యా ధుల మందులను సైతం అవసరమైన మేరకు అందుబాటులో ఉంచే ప్రయత్నం జరుగుతోంది.

డిడి పోస్టు కొరతపై ఏమంటారు?

జోన్-4 పరిధిలోని ఉమ్మడి రాయలసీమ జిల్లాలకు చెందిన నియామకాలు, బదిలీలు, ప్రమోషన్ల వ్యవహారం కష్టంతో కూడుకున్న వ్యవహారం. డిడి ఆఫీసర్‌ను నియమిస్తే భారం తగ్గుతుంది. దీంతో మరింత పారదర్శకంగా పని చేయడానికి అవకాశం ఉంటుంది.

ఆర్‌డి ఆఫీస్ అధ్వాన్నత గురించి మాట్లాడడండి?

ఆర్‌డి కార్యాలయం మౌలిక వసతుల కొరతను ఎదుర్కొంటున్న మాట వాస్తవమే. తాగునీరు, ఎలక్ట్రికల్, వాహనం సదుపాయం, రిక్రూట్‌మెంట్ సమయాల్లో ఎనిమిది జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులకు, అభ్యర్థులకు సరైన మరుగుదొడ్లు ఇతర సదుపాయాల కొరత ఇబ్బంది పెడుతోంది. దీని నివారణపై దృష్టి సారించాం. జిజిహెచ్, కలెక్టరేట్ వంటి ప్రాంతాల్లో గదుల కొరత అన్వేషించడమైంది.

కళ్లను ప్రభావితం చేసే తీవ్రమైన రుగ్మత.. థైరాయిడ్

ఎల్‌విపిఇఐ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ కావ్య మాధురి బెజ్జంకి

ప్రజాశక్తి- కడప అర్బన్

థైరాయిడ్ అనగానే జుట్టు రాలడం, శరీర బరువుకు సంబంధించిన సమస్యలు, శక్తి స్థాయిలు, హార్మోన్‌ల అసమతుల్యత లాంటి ప్రభా వాలు మాత్రమే మనకు తెలుసని, ఈ వ్యాధి కంటిని కూడా ప్రభావితం చేస్తుందని ఎల్‌వి పిఇఐ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ కావ్య మాధురి బెజ్జంకి అన్నారు. ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కంటి వ్యాధి అనేది థైరాయిడ్ గ్రంథులు సరిగ్గా పనిచేయని వారిలో కనిపించే ఒక రుగ్మత అన్నారు. దీని కారణంగా కళ్ల రూపంలోనూ, పనితీరులోనూ పెద్దగా మార్పులు రావచ్చని పేర్కొన్నారు. హైపర్ థైరాయిడిజం ఉన్నవారిలో ఇది సర్వ సాధారణమని తెలిపారు. థైరాయిడ్ స్థాయిలు పూర్తిగా సాధారణంగా ఉన్నప్పుడు కూడా ఇది సంభవించే అవకాశం ఉందన్నారు. థైరాయిడ్ కంటి వ్యాధిలో, శరీర రోగనిరోధక వ్యవస్థ పక్కదారి పట్టి కళ్ళ చుట్టూ ఉన్న కొవ్వు, కండరాలపై ప్రభావం చూపి, అవి ఉబ్బేలా చేస్తుందని చెప్పారు. ఫలితంగా కళ్ళు ఉబ్బి నట్టుగా, పొడుచుకు వచ్చి నట్టుగా కనిపిం చడం, కనురెప్పల ఉపసంహరణ, కళ్ళు పూర్తిగా మూసు కోవడంలో ఇబ్బంది కలగడం కళ్ళ చుట్టూ అసౌ కర్యంగా, ఒత్తిడిగా అనిపిం చడం ద్వంద్వ దృష్టి లేదా తీవ్రమైన కేసుల్లో దృష్టి కోల్పోవడం అనే ప్రధాన లక్షణాలు ఉంటాయని చెప్పారు. ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తే మంచి ఫలితాలను ఆశించవ చ్చు అన్నారు. ప్రారంభ దశల్లో, వాచిన కంటి కండ రాలకు చేసే ఇంజెక్షన్లు వాపు ను తగ్గిం చడం లోనూ, లక్షణాల నుండి ఉపశమనం పొందడంలోనూ సహా యపడ తాయన్నారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, వాచిన కండరాలు దృష్టి నాడిని కుదించగలవు, ఇది కొంతమంది రోగులలో శాశ్వత దృష్టి నష్టానికి దారితీస్తుందని చెప్పారు. థైరాయిడ్ వ్యాధి ఉన్న వారిలో కంటిలో అసాధారణ మార్పులు గమనిం చినట్లయితే, ముందు గానే వైద్య సహాయం తీసుకోవడం చాలా మంచిదన్నారు.

క్రమం తప్పని వ్యాయామంతో నరాల పనితీరు మెరుగు

- ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

క్రమం తప్పని వ్యాయామం వల్ల నరాల పనితీరు మెరుగుపడుతుందని ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ జయచంద్రారెడ్డి తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ.. ఆయన మాటల్లో..నరాల సంబంధిత రుగ్మతలు అంటే నాడీ వ్యవస్థ మొత్తం మీద ప్రభావం చూపే వ్యాధులు. ఇవి అనారోగ్యం, వైక ల్యానికి ప్రధాన కారణాలుగా నిలు స్తున్నాయి. కేంద్ర నాడీ వ్యవస్థ మెదడు, వెన్నుపాములో రూపొందించబడింది. ఇది శరీరానికి జరిగే ప్రతి క్రియలను స్వాధీనంలో ఉంచుటకు సహాయ పడుతుంది. వెన్నుపాము నుండి మెదడుకు అక్కడి నుండి సంకేతాలను పంపుతుంది. మెదడు వాటిని అర్థం చేసుకొని మన క్రియలను నియంత్రిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ వ్యవస్థ మన ఇంద్రియాలను సమ న్వయం చేస్తుంది. అంతేకాక మాట్లాడడం, నేర్చుకోవడం, గుర్తుం చుకోవడంలో సహా యపడుతుంది. నాడీ వ్యవస్థ రుగ్మతలతో సంబంధం ఉన్న లక్ష ణాలు చాలా ఉన్నాయి. వాటిలో తలనొప్పి, మెడనొప్పి, వణుకు, శరీరంలో తిమ్మిరి, జ్ఞాపకశక్తి కోల్పో వడం, మాట తడబడడం వంటివి. నరాల సంబంధిత రుగ్మతలు ఎలా ప్రభావితం చేస్తాయో.. ఎప్పుడు ప్రభావితం చూపుతుందో అంచనా వేయడం కష్టం. విటమిన్లు, మినరల్స్ వంటి అవసరమైన పోషకాలను తీసుకోకపోవడం వల్ల నరాల సంబంధిత సమస్యలు సంభవిస్తాయి.

గ్లోబలైజేషన్

అద్దేపల్లి రామమోహన్ రావు

'అంతర్జాతీయ వ్యాపార
తుఫానులో
సొంత ముద్ర చెరిగిపోయిన
వింత వస్తువును నేను
మనిషి స్థానంలో
వస్తువునారాధిస్తున్న
కొనుగోలు దారుణ్ణి నేను
నిన్న నేను నా అవసరానికే
వస్తువులు కొన్నాను
నేడు నేను నా స్థాయి
కోసం వస్తువులు
కొంటున్నాను
రేపు నేను ఒక వస్తువుని
కావడం కోసం
జీవితాన్ని అమ్ముకుంటాను'



గురుజాడ అప్పారావు

'మనిషి చేసిన రాయిరప్పకి
మహిమ కలదని
సాగిమొక్కుచు
మనుషులంటే రాయి
రప్పల
కన్న కనిష్టం
గాను చేస్తావేల బేలా
దేవుడెకడో దాగెనంటూ
కొండకోనల వెతుకులాడే
వేలా?
కన్ను తెరిచిన కనబడడో
మనిషి మాత్రుడి
యందులేడో
యెరిగి కోరిన కరిగి
యీడో ముక్తి?